తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి : 02 సంచిక 359 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి సోమవారం 16-06-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

మొదటగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు,
తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు
కీలక ప్రకటన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తొవ్వ స్వాగతం, జూన్ 15**
ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడానికి సోమవారం క్యాబినెట్లో చర్చించి ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఆదివారం అయన మీడియా ప్రకటన చేస్తూ మొదటగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉంది కాబట్టి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికలో ఏవిధంగా ముందుకు వెళ్ళమో స్థానిక ఎన్నికలో అదే దుకుడు పెంచాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో 'టెక్' బోధన!

- సాంకేతికత ఆధారిత పాఠాల కోసం ఆరు ఎన్జీవోలతో విద్యా శాఖ ఒప్పందం - 'స్టెమ్' సబ్జెక్టుల్లో వీడియో ఆధారిత బోధన
- కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్‌తోపాటు నీట్, జేఈఈ, క్లాట్ పోటీ పరీక్షలకు శిక్షణ - బాలికల అక్షరాస్యత.. విద్యావకాశాల పెంపు
- ఉచిత కార్యక్రమాల్ని చేపట్టనున్న సంస్థలు - రాష్ట్ర విద్యా రంగంలో నూతన ఒరవడికి నాంది అంటున్న అధికార వర్గాలు



**హైదరాబాద్, జూన్ 15:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికత (టెక్) ఆధారిత బోధనకు పునాది పడుతోంది. విద్యార్థులకు వీడియో ఆధారిత బోధన, కంప్యూటర్ కోడింగ్, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆరు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ ఎన్జీవోలతో రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. విద్యా రంగంలో నూతన ఒరవడికి నాంది పలికే ఈ ఒప్పందం ద్వారా.. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి (ఇంటర్మీడియట్) వరకు ఉచితంగా అత్యాధునిక బోధన సేవలు అందుతాయని విద్యాశాఖ తెలిపింది. ఎక్‌స్టెప్ ఫౌండేషన్, ప్రజ్వల ఫౌండేషన్, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, ఫైజామ్ ఫౌండేషన్, ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థలతో ఇందులో భాగస్వాములుగా నిలిచాయని వెల్లడించింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ .. ఇప్పటికే రాష్ట్రంలోని 540 ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక సేవలు అందిస్తోందని.. త్వరలో 33 జిల్లాల్లోని 5,000కుపైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుందని విద్యాశాఖ తెలిపింది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతోపాటు గణితం సబ్జెక్టులో ప్రాథమిక అంశాలపై శిక్షణ ఇస్తుందని వెల్లడించింది. ఇక అలోక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా సంస్థ 12వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు సంబంధించిన ఉచిత శిక్షణ అందిస్తుందని పేర్కొంది. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో పోటీ పరీక్షల దృక్కోణాన్ని కల్పిస్తుందని తెలిపింది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థుల పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) పాఠాలతో శిక్షణను అందిస్తుందని వివరించింది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపింది. షోయబ్‌దార్ నిర్వహిస్తున్న ఫైజామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్‌లో శిక్షణ ఇస్తుందని విద్యాశాఖ వెల్లడించింది.

## నాకూ సీఎం పదవి మిస్సయింది

రాజకీయాల్లో ఆశించినవన్నీ జరగకపోవచ్చు: జానారెడ్డి




**నాగార్జునసాగర్, జూన్ 15 :**
రాజకీయాల్లో కొన్నిసార్లు ఆశించినవన్నీ జరగకపోవచ్చునని, తానకు సీఎం పదవి దక్కాల్సి ఉన్నా మిస్సయిందని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడిగా నియామకమైన కొండేటి మల్లయ్యకు సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ పట్టణంలో కాంగ్రెస్, దళిత సంఘాల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా జానారెడ్డి జర్నలి స్టులతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. కొండేటి మల్లయ్య ఎన్నో ఏళ్లుగా రాజకీ యాల్లో తన అనుచరుడిగా ఉన్నారని ఈక్రమంలో ఆయనకు ఎమ్మెల్యే సీటు రావల్సి ఉనప్పటికీ అది దక్కలేదని తెలిపారు. తనకు కూడా సీఎం పదవి దక్కాల్సినప్పటికీ అది రాలేదన్నారు. రాజకీయాల్లో కొన్నిసార్లు అలా జరుగుతుందని వ్యాఖ్యానించారు.

## 29న రాష్ట్ర పర్యటనకు అమిత్ షా



**హైదరాబాద్, జూన్ 15:**
కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 29న రాష్ట్ర పర్యటనకు రానున్నారు. పార్టీ ముఖ్యనేతలతో ఆయన హైదరాబాద్‌లో సమావేశమవుతారు. అనంతరం నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరవుతారు. స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం ఢిల్లీ వెళతారని పార్టీ వర్గాలు తెలిపాయి. అమిత్ షా పర్యటనపై ఒకటి, రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడుతుందని పేర్కొన్నాయి.

## విజయ్ రూపాణీ మృతదేహం గుర్తింపు



**అహ్మదాబాద్, జూన్ 15:** ఎయిరిండియా విమాన ప్రమాదంలో కన్నుమూసిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ మృతదేహాన్ని వైద్యులు ఆదివారం ఉదయం గుర్తించారు. ఆయన కుటుంబసభ్యుల డీఎన్ఏతో సరిపోల్చి నిర్ధారించామని తెలిపారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ స్వయంగా రూపాణీ కుటుంబసభ్యులను కలిసి ఈ విషయం చెప్పారని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి రుషికేష్ పటేల్ వెల్లడించారు. రూపాణీ మృతదేహాన్ని ప్రత్యేక విమానంలో రాజ్‌కోట్‌కు తరలించి సోమవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎయిరిండియా విమానం కూలిన ఘటనలో 241 మంది ప్రయాణికులు, సిబ్బందితోపాటు వైద్య విద్యార్థులు, వైద్యులు, వారి కుటుంబసభ్యులు, హాస్టల్ మెస్‌లోని పనివారు, ఆ ప్రాంతంలో ఉన్నవారు కలిపి మరో 33 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. విమాన ప్రమాదంలో భారీ పేలుడుతోపాటు మంటలు వ్యాపించడంతో.. చాలా మంది మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. చాలా మృతదేహాలు ఛిద్రమై భాగాలు చెల్లాచెదురుగా పడ్డాయి. వాటన్నిటినీ అహ్మదాబాద్ నగర సివిల్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతదేహాలు, భాగాల నుంచి శాంపిళ్లు సేకరించి.. ఆ డీఎన్ఏతో కుటుంబసభ్యుల డీఎన్ఏను సరిపోల్చే ప్రక్రియ చేపట్టారు. అన్ని భాగాలకు డీఎన్ఏ విశ్లేషణ చేయాల్సి వస్తుండటంతో ఆలస్యం జరుగుతోందని వైద్యులు తెలిపారు. ఆదివారం సాయంత్రం వరకు 47 మృతదేహాలకు డీఎన్ఏ విశ్లేషణ పూర్తయిందని, అందులో 24 దేహాలను కుటుంబసభ్యులకు అప్పగించామని చెప్పారు. అయితే ముక్కలు ముక్కలుగా ఉన్న కొన్ని శరీర భాగాలను అప్పగిస్తుండటంతో.. కుటుంబసభ్యులు తీవ్రంగా ఆవేదనకు లోనవుతున్నారు. పూర్తి మృతదేహాన్ని అప్పగించాలని వైద్యులను వేడుకుంటున్నారు. ఇక తమ వారి మృతదేహాల గుర్తింపు ఎప్పుడు పూర్తవుతుందా అని ఎదురుచూస్తున్న కుటుంబసభ్యులు, బంధువుల రోదనలతో ఆస్పత్రి ప్రాంగణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరోవైపు ఘటనా స్థలంలో శిథిలాల తొలగింపు, సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రధాని మోదీ కార్యాలయ ముఖ్య కార్యదర్శి పీకే మిశ్రా ఆదివారం విమాన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు. ఎయిరిండియా విమాన ప్రమాదంపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ సోమవారం మధ్యాహ్నం తొలి భేటీ నిర్వహించనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

## విద్యార్థుల భవిష్యత్తే.. రాష్ట్ర భవిష్యత్తు

### విద్యారంగానికి ఎన్ని నిధులైనా వెచ్చిస్తాం: డిప్యూటీ సీఎం



**ఎల్బీనగర్/హైదరాబాద్, జూన్ 15:** విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే మెరుగుపడ్డ తెలంగాణ నేడు ప్రపంచంతో పోటీ పడుతోందన్నారు. అందుకే విద్యారంగానికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ హోంలో అనాథ విద్యార్థుల నడుమ భట్టి తన పుట్టినరోజు వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ప్రపంచంతో పోటీపడేలా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఈ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని.. మొదటి విడతలో రూ.11,600 కోట్లతో 100 పాఠశాలలను నెలకొల్పుతామని చెప్పారు. ఎంతో విలువైన విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని అన్యక్రాంతం కాకుండా కాపాడతామన్నారు. విక్టోరియా మెమోరియల్ స్కూల్ అభివృద్ధి, స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు రూ.5 కోట్లు తక్షణమే విడుదల చేస్తామని.. ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.



# యుద్ధ బీభత్సం

## మరింత విస్తరిస్తున్న ఇరాన్-ఇజ్రాయెల్ పోరు

- టెహ్రాన్‌లో కారు బాంబులు.. ఆరుగురు అణు శాస్త్రవేత్తల మృతి - తాజాగా మరో ఇంధన కేంద్రంపై ఇజ్రాయెల్ దాడులు
- ఇజ్రాయెల్ 'వైజ్‌మన్ ఇన్‌స్టిట్యూట్'పై ఇరాన్ క్షిపణులు - 80 లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడి.. 128 మంది మృతి
- ఇజ్రాయెల్‌కు మద్దతుగా పశ్చిమాసియాకు బ్రిటన్ సేనలు - మా బేస్‌లపై దాడి చేస్తే ఇరాన్‌కు మూల్యం తప్పదు: ట్రంప్

**టెల్‌అవీవ్/టెహ్రాన్/దుబాయ్, జూన్ 15:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముదురుతుండడంతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా బ్రిటన్ తన సేనలను పశ్చిమాసియాకు తరలిస్తుండగా.. ఇరాక్‌లోని తమ సైనిక బేస్‌లపై దాడులు చేస్తే, ఇరాన్ మూల్యం చెల్లించుకోక తప్పదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. భారత్-పాకిస్థాన్ మాదిరిగా ఇరాన్-ఇజ్రాయెల్ కలిసి చర్చలు జరిపి, యుద్ధాన్ని ఆపాలని పిలుపునిచ్చారు. అటు ఇరాన్‌కు పాకిస్థాన్, తుర్కియే మద్దతిస్తుండగా.. మరికొన్ని ఇస్లామిక్ దేశాలు అండగా నిలవాలని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పిలుపునిచ్చారు. ఇలా ఇరాన్-ఇజ్రాయెల్‌కు వేర్వేరు దేశాల మద్దతు పెరుగుతుండడంతో.. ఉద్రిక్తతలు మరింత విస్తరించే ప్రమాదాలున్నాయి. మొదటి రోజు ఇరాన్ క్షిపణి కేంద్రాలు, అణు స్థావరాలు, మిలటరీ అధికారులనే లక్ష్యంగా చేసుకుని క్షిపణి, డ్రోన్ దాడులు చేయగా.. శనివారం నుంచి ఆర్థిక మూలాలపై విరుచుకుపడుతోంది. బుషెహర్‌లోని అతిపెద్ద న్యాచురల్ గ్యాస్ క్షేత్రం(సౌత్ పార్స్), చమురు శుద్ధి కేంద్రంపై శనివారం రాత్రి దాడులు జరపగా.. ఆదివారం కూడా అక్కడ మంటలు ఎగిసిపడుతున్నాయి. టెహ్రాన్ సమీపంలోని మరో ఇంధన కేంద్రంపై ఆదివారం ఉదయం దాడి జరిగింది. ఈ చమురు క్షేత్రాలు సైన్యం కోసం పనిచేస్తుండడం వల్లే.. తాము వాటిని టార్గెట్‌గా చేసుకున్నామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. టెహ్రాన్ సమీపంలోని షిరాజ్‌లో ఉన్న అతిపెద్ద ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల పారిశ్రామిక ప్రాంతంపైనా ఇజ్రాయెల్ బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. ఇక్కడ ఇరాన్ సైన్యం భారీగా ఆయుధాలను నిల్వచేసినట్లు ఇజ్రాయెల్ చెబుతోంది. ఇరాన్‌లోని మషాద్(ఇజ్రాయెల్ నుంచి 2,300 కిలోమీటర్ల దూరం)లో ఉన్న వైమానిక స్థావరంలో నిలిపి ఉన్న ఫైటర్ జెట్ల రీఫ్యూయలింగ్ విమానాన్ని ఆదివారం సాయంత్రం బాలిస్టిక్ క్షిపణితో కూల్చివేసినట్లు వివరించింది. టెహ్రాన్‌లోని రక్షణశాఖ కార్యాలయాన్ని కూడా ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఈ దాడుల్లో ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ చీఫ్ మహమ్మద్ కజేమీ, డిప్యూటీ చీఫ్ హసన్ మొహఖ్ చనిపోయినట్లు ఇజ్రాయెల్ ప్రధానిని ఉటంకిస్తూ ఫాక్స్‌న్యూస్ ఓ కథనాన్ని ప్రసారం చేసింది. "ఇక ఇప్పట్లో ఇరాన్ అణుశుద్ధి కార్యక్రమాలు జరపలేదు. ఆ విధంగా అక్కడి అణుస్థావరాలను నాశనం చేశాం. ఖమేనీతో సహా.. మా టార్గెట్ పరిధిలో ఉన్నారు" అని ఐడీఎఫకు చెందిన ఓ సీనియర్ అధికారిని ఉటంకిస్తూ 'వాల్ స్ట్రీట్ జర్నల్' ఓ కథనాన్ని ప్రచురించింది. శనివారం సాయంత్రం నుంచి ఇజ్రాయెల్ దాడులు ముమ్మరమయ్యాయి. గడిచిన మూడు రోజుల్లో ఇరాన్ వ్యాప్తంగా 406 మరణాలు నమోదవ్వగా.. 654 మంది క్షతగాత్రులైనట్లు మానవహక్కుల సంస్థలు ప్రకటించాయి. ఆదివారం ఒక్కరోజే 128 మంది మృతిచెందినట్లు తెలిపాయి. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ లెబనాన్‌లో హిజ్బుల్లా నేతలనే లక్ష్యంగా చేసుకుని పేజర్, వాకీటాకీ బాంబులను పేల్చిన విషయం తెలిసిందే..! శనివారం సాయంత్రం ఇరాన్‌లోనూ అలాంటి దాడులే చేసింది. ఏకకాలంలో పలు కారు బాంబులను పేల్చి, ఆరుగురు అణు శాస్త్రవేత్తలను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ మీడియా.. ఐదు కారుబాంబులు నమోదైనట్లు ఇరాన్ వార్తాసంస్థలు పేర్కొన్నాయి. తాజా మరణాలతో.. మొత్తం 14 మంది అణు శాస్త్రవేత్తలు కన్నుమూసిన విషయాన్ని రాయిటర్స్, అరబ్ మీడియా నిర్ధారించాయి. తాజా దాడుల్లో అణుశాస్త్రవేత్త అలీ బకావీ, ఆయన కుటుంబం కూడా మృతిచెంది ఉంటారని ఇరాన్ అధికారిక వార్తాసంస్థ ఐఆర్‌ఎన్ఏ తెలిపింది. ఇరాన్ తొలిసారి తన అమ్ముల పొదిలోని భీకర అస్త్రాన్ని ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. 'హజ్ ఖాసీం' బాలిస్టిక్ మిసైల్ కారణంగా టెల్‌అవీవ్ శివార్లలోని పలు పట్టణాలు రూపురేఖలను కోల్పోయాయి. హజ్ ఖాసీంను గగనతల రక్షణ వ్యవస్థలు గుర్తించలేవని ఇరాన్ విదేశాంగ శాఖ అధికారి అబ్బాస్ అరాగ్చి వెల్లడించారు. ఈ క్షిపణి దాడులతో టెల్‌అవీవ్ శివార్లలోని బ్యాట్‌యామ్, గుష్‌డాన్, షెఫెలా, తామ్రా పట్టణాల్లో భారీ ఆస్తినష్టం సంభవించగా.. ఇజ్రాయెల్ తమ న్యూక్లియర్ సైంటిస్టులను మట్టుబెట్టిన నేపథ్యంలో ఇరాన్ ప్రతీకార దాడికి దిగింది. ఇజ్రాయెల్‌లోని అతిపెద్ద సైంటిఫిక్ కమ్యూనిటీ (శాస్త్రవేత్తలు, పరిశోధనలకు ఆవాసం) అయిన వైజ్‌బన్ ఇన్‌స్టిట్యూట్‌పై డ్రోన్ దాడులు జరిగాయి. అప్పటికే శాస్త్రవేత్తలు, వారి కుటుంబాలు బంకర్లలో ఉండడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానిక అధికారులు తెలిపారు. "ఇరాన్ వద్ద ఇలాంటి(హజ్‌ఖాసీం) క్షిపణులు వేలల్లో ఉంటే.. ఈ రోజు ఏం జరిగేదో ఆలోచించండి. అది ఇజ్రాయెల్ అస్తిత్వానికే ముప్పు అందుకే ఇరాన్ క్షిపణి కేంద్రాలను టార్గెట్‌గా చేసుకున్నాం" అని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం చుట్టూ పుట్టగొడుగుల వెలిసిన దుకాణాలు

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు - అధికారుల అండదండలతో నడుస్తున్నాయని ఊహ గణాలు వినిపిస్తున్నాయి**

**భక్తులకు ఇబ్బందికరంగా మారిన షాపులు.**





తెలుగు వెలుగు న్యూస్ 12. వేములవాడ:దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ వెనుక భాగంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ షాపులు పుట్ట గొడుగుల్ల వెలిసాయి అసలే ఆలయం ముందు ట్రాఫిక్ వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాజన్న భక్తులు దీనికి తోడుగా ఇప్పుడు షాపులు వెలవడం ద్వారా నడుచుకుంటూ వెళ్లే భక్తులు చాలా ఇబ్బందులు ఎదు రుకోవలసి వస్తుంది. ఈ షాపులు ఎవరి పర్మిషన్ తో పెట్టారో, ఎవరి అండదండలతో పెట్టారో ఇంతవరకు ఎవరికి తెలయదు అంతేకాకుండా పోచమ్మ ఆలయం ఎదురుగా కూడా ఇదే తంతు వచ్చే భక్తులకు ఇబ్బందికరంగా మారినాయి. దుకాణాలు.. ఇప్పటికైనా ఈ షాప్ లు తొలగించి రాజన్న ఆలయానికి, పోచమ్మ దేవాలయానికి,వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వెంటనే ఆలయ అధికారులు స్పందించి ఇక్కడ వెలిచిన షాపులను తొలగించాలని వేములవాడ పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ షాపులు ఎవరి పర్మిషన్ తో వెలిశాయో ఇంతవరకు అర్థం కావడం లేదని ప్రజల ఆరోపణలు..ఆలయ అధికారుల అండదండలతోనే షాపులు నడుస్తున్నాయని ఊహ గణాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,ఆలయ అధికారులు స్పందించి ఈ షాపులను అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న దుకాణాలను తొలగించాలని భక్తులు మరియు వేములవాడ పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల హడ్ హక్ కమిటీ ఏర్పాటు

**పాల్గొన్న రాష్ట్ర, జిల్లా నేతలు**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో రాష్ట్ర జేఏసీ అడ్ హక్ కమిటీ కన్వీనర్లను ఎన్నుకున్నారు. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు, సాదుల శ్రీకాంత్, బింగి గణేష్ ల ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు గాను ఐక్య కార్యాచరణ రూపొందించేందుకు ప్రకటించారు. త్వరలో ఈ మేరకు అన్ని సంఘాల బాధ్యులతో మరో సమావేశం ఏర్పాటు చేయనట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోవర్ బిల్ కలెక్టర్లను జీవో 51 నుంచి మినహాయింపు చేయాలని, పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ అసిసె ్టంట్లుగా నియమించాలని, గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి కనీస Closing అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ అడ్హాక్ కన్వీనర్లుగా పి ల్లి రవి, మేకల శ్రీధర్ , కంజర్ల భాస్కర్, జంగయ్య, వంగ రవీందర్, మురళి, కొండ గొర్ల శీను, అంకం సదానందం, రత్నాపురం పద్మారావు, చిలుక మారుతి. సిహెచ్ మల్లా చారి లను ఎన్నుకున్నారు. హడ్ హాక్ కన్వీనర్లతో తో పాటు అన్ని సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో హైదరాబాదులో త్వరలో మరో సమావేశం



ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని పద జిల్లాలను చెల్లి ముఖ్య నేతలుకాడమోని జంగయ్య కాల్ల ప్రభాకర్, గొల్లపల్లి బాబు, ఇప్ప వెంకటేష్, బాలరాజు, ఆంజనేయులు, రాజ్ మీరు, రాజేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముహూర్తం ఖరారైనట్లైనా

**కానీ బీసీ బిల్లుల ఊసే లేదు! ఉలుకు పలుకు లేదు**

**బిల్లుల చర్చనే లేదు!!అసలు కేంద్ర ఆమోధంకై వెల్లాయా? లేదా? వెలితే ఆలస్య మెందుకు..**



**వెలుగు తెలుగు న్యూస్ 15.** వేములవాడ 1995 లో బీసీ రిజర్వేషన్లతో ఎన్నికైన సర్పంచులకు కోర్టు' స్టే' వలన ఆర్నెల్లు అధికారాలు ఇవ్వక, పాత సర్పంచ్ లనే కొనసాగించిన సంఘటనలు పునరావృతం కావద్దని విన్నపము బీసీలను మభ్యపెట్టకుండా,రాజకీయ లబ్ధికై ఆటలాడకుండా ,చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయాలి! లేదా రాష్ట్ర సాధన ఉద్యమంలాగ,మరో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడేలా ప్రభుత్వం చేయద్దని ౹నవి..పొలాస నరేందర్ అధ్యక్షులుబీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లారాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు విద్య,ఉపాధి ,ఉద్యోగాల్లో బీసీలకు 42.శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ఉభయ సభల్లో మార్చి 17 న ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ గారి ఆమోదంకై వేరు వేరుగా పంపిన రెండు బీసీ రిజర్వేషన్ బిల్లులు సుమారు మూడు నెలల నుండి గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి వెళ్ళాయా?లేదా ? వెలితే కేంద్ర ప్రభుత్వం ఆమోదం ఎందుకు తెలుపడం లేదన్న విషయం తెలియక బీసీ వర్గాలు అనేక అనుమానాలు పడుచున్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.ఒకవేళ గవర్నర్ ఆమోదంతో బీసీ రిజర్వేషన్ బిల్లులు కేంద్ర ప్రభుత్వ అనుమతి కొరకు పంపినట్లయితే,జూలై 21నుంచి ఆగస్టు 12 వరకు జరుగు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వరకు బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పెండింగ్లో ఉండాల్సిందేనా,బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ప్రత్యామ్నాయ మార్గం చూడాలని ప్రభుత్వాలను నరేందర్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు,కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన బీసీ బిల్లులు కేంద్రం ఆమోదం పొందకుండానే చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా అని, ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్లో ఈ నెల ఆఖరున లేదా జూలై నెలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించుటపై చర్చించి నిర్ణయానికి వచ్చినట్లు,తదుపరి కేబినెట్లో తుది నిర్ణయం తీసుకోని ప్రకటన జారీ చేయనున్నట్లుగా ప్రచారం జరుగుచుండేనని నరేందర్ అన్నారు.ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం బీసీ రిజర్వేషన్లతో చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, నిర్వహించాలని, 1995 లో బీసీ రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిం చడం జరిగిందని,చట్టబద్ధంగా శాస్త్రీయంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయకుండానే, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని కొన్ని వర్గాల వారు కోర్టును ఆశ్రయించగా,కోర్టు' స్టే'విధి ంచడంతో గెలుపొందిన సర్పంచ్ లకు ఆరు మాసాల వరకు అధికారం ఇవ్వకుండా,పాత సర్పంచ్ లనే పర్సన్ ఇన్చార్జులుగా కొనసాగి చారని ,గతంలో జరిగిన సంఘటనను గుర్తుచ ేస్తూ,ఇలాం టి సంఘటనలు పునరావృతం కాకుండా, చట్టబద్ధంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.

# మహిళలూ కదలండి మన శక్తిని చాటండి

**బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ**

కంసాన్ పల్లి, గుచ్చిగూడ గ్రామాలలో మహిళా కమిటీల ఏర్పాటు.. మహిళలంతా ముందుకు కదిలి మహిళా శక్తిని చాటాల్సిన తరుణం ఆసన్నమైందని.. బీసీ మహిళల అభ్యున్నతికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని జాతీయ బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ అన్నారు. ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి, బుజ్జి గూడ గ్రామంలో గ్రామ కమిటీలను ఆమె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక సమస్యలపై పోరాడేందుకు ప్రతి బీసీ మహిళ ముందుకు రావాలని కోరారు. మహిళలందరినీ ఏకతాటిపైకి తీసుకు వచ్చి రాజకీయంగా, సామాజికంగా వారిని చైతన్యవం తులను చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి చౌదరిగుడా మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్, ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ తదితరులు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**కొత్త కమిటీలు ఇవే..**

కంసాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా గండమొల్ల శ్రీదేవి, ఉపాధ్యక్షురాలుగా గొల్ల అరుణ, ప్రధాన కార్యదర్శిగా కొండమొల్ల అనిత, కార్యదర్శిగా ముష్టి రేవమ్మ, సహాయ కార్యదర్శిగా ఎండి జహీదా ఎన్నికయ్యారు. అదేవిధంగా బుచ్చిగుడా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా మేడిపల్లి సత్యమ్మ, ఉపాధ్యక్షురాలుగా చీపిరి మాధవి, ప్రధాన కార్యదర్శిగా కోరేటి స్వప్న, కార్యదర్శులు బతుకు లక్ష్మమ్మ, సహాయ కార్యదర్శిగా కుమ్మరి నాగలక్ష్మి, కోశాధికారిగా కృష్ణవేణి ఎన్నికయ్యారు. గ్రామ పెద్దలు, మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న షాద్ నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ని మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది

## హేమన్విరెడ్డి ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** సాయిరామ్ ఇండస్ట్రీస్ అధినేత కర్రి దొరారెడ్డి మనుమరాలు హేమన్విరెడ్డి రజస్వల వేడుకలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు పాల్గొని ఆశీర్వదించారు.ఆదివారం ద్వారపూడి టిఎస్ఎం కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా జరిగిన హేమన్విరెడ్డి రజస్వల వేడుకలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులతో పాటు తల్లి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి సత్యవతి, కుమార్తె నల్లమిల్లి సనాతని, అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), ఇంకా పలువురు ప్రముఖులు ఉన్నారు.

## అక్షర ప్రగతి జ్ఞాపకాల హారతి

**పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**



స్థానిక ప్రగతి స్కూల్ 2004-05 విద్యార్థుల కలయిక.. తమకు అక్షరాలు నేర్పిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం.. అప్పట్లో చదువులమ్మ చెట్టు నీడలో ఒక్కటిగా చదువుకున్నారు.. తరువాత కాలంలో భవితవ్యాన్ని వెతుక్కుంటూ ఎవరి దారిలో వారు ముందుకు సాగారు.. రెండు దశాబ్దాల తర్వాత తిరిగి అందరూ ఒకే వేదిక మీద కలుసుకున్నారు. 2004 -05 సంవత్సరంలో పట్టణంలోని లక్ష్మీనరసింహ కాలనీలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థుల కలయిక ఇది. పట్టణ సమీపంలోని నాగులపల్లి రిసార్ట్స్ లో కలుసుకున్న ఈ విద్యార్థులందరూ ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా సరదాగా గడిపారు. తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అంతేకాకుండా తమకు అక్షరాలు నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించుకొని ఆశీస్సులు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మందముల రాధాకృష్ణ, ఉపాధ్యాయులు మందు మూల నరేందర్, ఇందిరా, శశికాంత్, రఫత్ సుల్తానా, అనురాధ, బాలరాజ్, అజయ్ కుమార్ లను సత్కరించుకున్నారు. వివిధ ఉద్యోగాలలో కొలువుతీరి పేరు తెచ్చుకుంటున్న విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్ కుమార్, మల్లికార్జున్, సిద్ధిబాబు, అంకూర్నాథ్, శిరీష ,జోత్స్న దీప, విజయదుర్గ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లీకేజీ ఏక్యాజీ

**మొగలిగిద్ద గ్రామంలో ఇది దుస్తితి**



అది ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామం.. ఈ మధ్యనే స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలంటూ నిధులు మంజూరు చేశారు. అలాంటి గ్రామంలో పైప్ లైన్ లీకేజీ కారణంగా రోడ్డు మొత్తం రెండు నెలలుగా మురుగు పారుతుంది. జనాలు ఈ మార్గంలో నడవలేని పరిస్థితి. చుట్టుముట్టు ఉండే వారికి తీవ్ర దుర్గంధం. అయినా గ్రామ పంచాయతీ కార్యదర్శి గాని, ఇతర సిబ్బంది గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ లీకేజీ బాధను వదిలించి మురుగు వ్యధను తప్పించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.

# సోలిపూర్ గ్రామంలో ఘనంగా బొడ్రాయి పండుగ మహోత్సవం

### బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు, నాయకులు - సాయంత్రం బోనాల కార్యక్రమం



షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు సోలిపూర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో

ఈరోజు ఉదయం 9:00 గంటలకు బొడ్రాయి పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సోలిపూర్ లో బొడ్రాయి ప్రతిష్ఠించి 3ఏళ్ళు పూర్తిఅయిన సందర్భంగా ఈ రోజు పూజలు మరియు సాయంత్రం 5 గంటలకు బోనాల పండుగ జరుపబడుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ముఖ్య నాయకులు, ప్రజలు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారులు , సునీల్ పంతులు వెంకటేశ్వరరావు , అభిషేక్ పంతులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, శివరాములు యాదవ్, పులిమామిడి రాజేష్ గౌడ్, సింగపాగ అనిల్ కుమార్, చీపిరి వెంకటేష్ యాదవ్, చీపిరి రమేష్ యాదవ్, సతీష, వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, కృష్ణయ్య, మున్నూరు నరేందర్, చీపిరి బాల్రాజ్, చీపిరి లక్ష్మయ్య, అంజయ్య, యాదయ్య, కృష్ణయ్య, సింగపగ వెంకటేష్, అంజిరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురూ.. ముగ్గురే..!

### ముగ్గురు సారథులు.. 16వ వార్డు ప్రగతికి వారధులు



కౌన్సిలర్ గా 100% పనులు చేసిన ఎంఎస్ నటరాజన్.. అతనికి తోడుగా కో ఆప్షన్ సభ్యులు ఒగ్గుకిషోర్, పద్మ స్టీఫెన్ నిత్య పారిశుద్ధ్య కార్యక్రమాలతో పర్యావరణ రక్షణ.. ఇంటింటికి మిషన్ భగీరథ.. 97% పూర్తం ఐన సిసి రోడ్లు.. ప్రశంసలు అందుకుంటున్న స్థానిక లీడర్లు..ఒకరికి ఒకరు తోడుగా ఉంటే.. కలిసికట్టుగా ముందుకు సాగుతూ ఉంటే.. పార్టీలకు అతీతంగా పరిశ్రమ ఇస్తే ప్రగతి వెలుగులు ఆవిష్కరిస్తాయి.. సమస్యలు పరిష్కరింపబడతాయి.. అలా ముగ్గురూ పాలకులు ముందుకు నడిచి ప్రగతి వెలుగులు తెచ్చారు.. ఊహించని ఫలితాలను వార్డుకు అందించారు.. ఆ ముగ్గురిలో ఒకరు మాజీ కౌన్సిలర్ ఎంఎస్ నటరాజన్ కాగా, మరో ఇద్దరు మాజీ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, పద్మా స్టీఫెన్. కాలనీ ప్రగతికి వెన్నుముకలా నిలిచి వీరు అందించిన అభివృద్ధి గురించి, కలిసి కదిలిన కథ గురించి చెప్పుకుంటే..

**అలా మొదలైంది..**

షాద్ నగర్ పురపాలికల్లో 2019లో జరిగిన మురపాలిక ఎన్నికలతో ఈ ముగ్గురి ప్రయాణం ప్రారంభమైంది. అప్పటి ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి టిఆర్ఎస్ లో చేరడం, అతని వెంట అనుచరులుగా ఉన్న అగునూరు విశ్వం, వెంకట్రాంరెడ్డి, ఒగ్గు కిషోర్, పాలమాకుల చెన్నయ్య, పెంటయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యేను అనుసరించారు. అప్పటి అధికార పార్టీ కండువాను కప్పుకున్నారు. అయితే కొద్ది రోజుల్లోనే పౌరపాలిక ఎన్నికలు రావడంతో అగునూరు విశ్వం సతీమణి విశాల, వెంకట్రాంరెడ్డి, పాలమాకుల చెన్నయ్య ఆయా వార్డులలో టికెట్లు దక్కించుకున్నారు. ఒగ్గు కిషోర్ కు మాత్రం టికెట్ దక్కలేదు. ఫరూక్ నగర్ మండల కేంద్రానికి చెందిన ఎంఎస్ నటరాజ్ కు ఈ టికెట్ కేటాయించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అనుచరుడైన ఒగ్గు కిషోర్ కు నిరాశ మిగిలింది. అయితే అతనికి కో ఆప్షన్ సభ్యునిగా అవకాశం ఇస్తానని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హామీ ఇవ్వడంతో ఎమ్మెస్ నటరాజన్ కు ఆ వార్డులో మద్దతు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో అతని సహకారంతో విజయం సాధించిన నటరాజన్ పురపాలిక వైస్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకోగా, ఒగ్గు కిషోర్ కు ఇచ్చిన హామీ ప్రకారం కో ఆప్షన్ సభ్యునిగా అవకాశం దొరికింది. క్రిస్టియన్ కాలనీలో ఎంతో మంచి పేరున్న దివంగత దివాకర్ కుటుంబం నుంచి వచ్చిన పద్మ స్టీఫెన్ కు కూడా కో ఆప్షన్ సభ్యురాలిగా అవకాశం దొరికింది. అలా ఈ ముగ్గురు క్రిస్టియన్ కాలనీ అభివృద్ధిలో కీలకంగా మారారు.

**విద్యావంతుల కాలనీ..**

పట్టణం నడిబొట్టున ఉండే క్రిస్టియన్ కాలనీని విద్యావంతుల కాలనీ అని కూడా పిలుస్తుంటారు. ఎందుకంటే ఈ కాలనీలో ఎక్కువగా మేధావులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, వైద్యులు, వ్యాపార రంగంలో ఉన్నవారు, పారిశ్రామికవేత్తలు ఉంటారు. పేరున్న రాజకీయ నాయకులు కూడా ఈ వార్డులో ఎక్కువే. అందుకే ఈ వార్డు మిగతా వార్డుల కన్నా భిన్నం. ఇక్కడ పాలన చేసి మెప్పు పొందడం కూడా కష్టమే. అలాంటి కాలనీలో అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వారి మన్ననలను పొందాలని తీర్మానించుకొని ఈ ముగ్గురు నాయకులు ముందడుగు వేశారు. మొట్టమొదట గెలిచిన ఎమ్మెస్ నటరాజనుకు తోడుగా మరో ఇద్దరు కూడా ఇక్కడ నామినేటెడ్ పదవుల్లో ఉండడంతో కాలనీలో సమస్యలను పరిశీలించి ప్రభుత్వ సహకారంతో వాటిని పరిష్కరించేందుకు కృషి చేశారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి, లాక్ డౌన్ వంటి సమయంలో కూడా ప్రజల సహాయ సహకారాల కోసం ముందుకు నడిచి వాళ్ళ వెన్నంటి ఉండడం ప్రశంసలు అందుకున్న విషయం.

**ప్రగతి వెలుగులు ఇలా..**

ముందుగా కాలనీలో ఉన్న తాగునీటి సమస్యపై ఈ ముగ్గురు తమ దృష్టిని పెట్టారు. అప్పటి ప్రభుత్వం రూపొందించిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించే పనిలో విజయం సాధించారు. ఇక మురుగు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టి సంవత్సర కాలంలోనే నూటికి నూరుశాతం అండర్ డ్రైనేజీ పనులను పూర్తిచేసి ఈ విషయంలో కాలనీని అగ్ర గామిగా నిలిపారు. ఇక ప్రభుత్వ పాఠశాల ఉన్న ఈ వారధిలో రూ. 16 లక్షలు ఖర్చు చేసి స్కూలుకు ప్రహరీ, బాత్రూం, విద్యుతీ కరణ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల కోసం ఫర్నిచర్ సదుపాయం కూడా కల్పించారు. అదేవిధంగా కాలనీలో నీటి ట్యాంకుల నిర్మాణం పూర్తి చేశారు. మీరు రాకముందు అస్తవ్యస్తంగా ఉన్న కాలనీ రహదారులను 90 శాతం పూర్తి చేసి సిసి రోడ్ల సాధనలో కూడా విజయం సాధించారు. విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి కాలం చెల్లిన విద్యుత్ వైర్లను తొలగించి నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు తీసుకున్నారు. నిరంతరం కాలనీవాసులకు అండగా ఉంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చి వారి అభినందనలు అందుకున్నారు. మరి ఇంతగా కాలనీ కోసం పాటుపడిన ఈ నాయకులను కాలనీవాసులు మరోసారి ఆశీర్వదిస్తారా.. అధికారాన్ని అందిస్తారా.. అన్నది వేచి చూడాలి.

# మట్టి అమ్ముకున్న ఘనుడివి మా పార్టీపైనే నిందలా

### చింతకుంటపల్లిలో బీఆర్ఎస్ నేతవి చిల్లర వేషాలు - మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతల మండిపాటు

కేశంపేట: సర్పంచ్ పదవిని అడ్డుపెట్టుకొని చెరువు మట్టిని అక్రమంగా అమ్ముకున్న ఘనుడివని, నీలాంటి వాళ్లకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక అర్హత లేదని ఆ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు. మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రమేష్ యాదవ్ ఇటీవల గ్రామంలోని సర్వే నెంబర్ 98లోని ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నేతలు కబ్జా చేశారని ఆరోపణలు గుప్పించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి రమేష్ వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. సర్పంచ్ పదవిని అడ్డుపెట్టుకొని చెరువులోని మట్టిని రూ. 4. 5లక్షలకు అమ్ముకున్న ఘనుడు నువ్వని, నీలాంటి వాళ్లు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. కొన్ని వందల టిప్పర్ల మట్టిని అమ్ముకొని అక్రమంగా సొమ్ము చేసుకున్న విషయాన్ని గ్రామస్తుల ముందు ఉంచుతామని హెచ్చరించారు. చింతకుం టపల్లిలోని ప్రభుత్వ భూమికి పెన్సన్ వేసిన విషయం కేవలం రైతులకు సంబంధించిన విషయమని దానిని కాంగ్రెస్ పార్టీకి ఆపాదించి రాజకీయం చేయాలనుకోవడం అవివేకం అన్నారు. అనవసర రాజకీయాలు మానుకొని, రమేష్ యాదవ్ తన తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి,



సురేష్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, హరిశ్వర్ రెడ్డి, నాగేశ్వర్, నరేందర్ రెడ్డి, చితకుంట పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, రైతులు చంద్రయ్య, బాలాజీ, లింగం, మహేష్, షేరు, అజిమ్, సిద్దయ్య, శేఖర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.?

# ఉత్తమ అవార్డు అందుకున్న డాక్టర్ వెంకట రమణ మిర్యాల

### సుమన్ టివి అద్వర్యం లో నిర్వహించిన డాక్టర్ల ఉత్తమ సేవలను గుర్తించి అవార్డు




నోవాటెల్ హైటెక్ సిటీలో నిర్వహించిన సుమన్ టివి యాజమాన్యం షాద్ నగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ వెంకట రమణ మిర్యాల ఎంబిబిఎస్ ఎండి ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో సుమన్ టివి వారి ఆధ్వర్య%శీ%లో నిర్వహించిన ఉత్తమ సేవలకు గాను ఈ అవార్డు ఎంపిక చేసినారు కోవిడ్ సమయంలో ఏంతొ మందికి ఉత్తమ సేవలను అందించి షుగర్ వ్యాధి గ్రస్తులకు మరియు సేవలు అందిస్తున్న డాక్టర్ వెంకట రమణ అవార్డు రావడం పట్ల అందరు హర్షం వ్యక్తం చేసారు ప్రముఖ వ్యాపార వేత్త పలబట్ల బాలరాజ్ అల్లుడు షాద్ నగర్ ఆయుష్ హాస్పిటల్ ద్వారా ఎన్నో సేవలు అందిస్తున్నారు.

# శ్రీ కాశీ జగద్గురు డా.చంద్రశేఖర శివాచార్య మహాస్వములవారి ఆశీర్వాదం తీసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తదితర నేతలు శ్రీ కాశీ జగద్గురు డా.చంద్రశేఖర శివాచార్య మహాస్వములవారి ఆశీర్వాదం తీసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,గిరిజన నేత రఘు నాయక్ జన్మదిన సందర్భంగా వేద పాఠశాల విద్యార్థులకు అన్నదానం కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం శివారులో కిషన్ నగర్ కాశీ వేద పాఠశాలలో శ్రీ కాశీ జగద్గురు డా.చంద్రశేఖర శివాచార్య మహాస్వములవారి ఆశీర్వాదం తీసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,గిరిజన నేత రఘు నాయక్ జన్మదిన%శీ% సందర్భంగా వేద విద్యార్థులులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టణ వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు అగ్గనూర్ బస్వ%శీ%, కిషన్ నగర్ వేద పాఠశాల అధ్యాపకుడు సంగయ్య స్వామి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,రఘు నాయక్, ఇబ్రహీం,బాలరాజు గౌడ్, కె కె కృష్ణ, బుడ్డ నర్సింమా,అంజి యాదవ్,మహబూబ్, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా రఘునాయక్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో షాద్ నగర్ ఎమ్మెల్యే నివాసంలో గిరిజన నేత రఘు నాయక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి.రాష్ట్ర నాయకుడు ఇబ్రహీం, మహబూబ్, నవీన్ ,మాణిక్యం తదితరులు ఉన్నారు.

# హెూటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి



షాద్ నగర్ బైపాస్ టోల్ గేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆహారాస్ కిచెన్ హెూటల్ ను ప్రారంభించిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తదితరులు.

# ఆత్మవిశ్వాసంఆధ్యాత్మికత =విజయం

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 15**

ఆత్మవిశ్వాసానికి ఆధ్యాత్మికత తోడైతే అపజయమనేదే ఉండదని సంగారెడ్డి జిల్లా హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ వ్యాఖ్యానించారు. జహీరాబాద్ పట్టణం గడి మొహల్లాలో ఆదివారం ఉదయం జరిగిన 159 వ నగర సంకీర్తన అనంతరం ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. మానవుడు ఆశా జీవి అని, కానీ ఆశ పడినంత గొప్పగా రాణించకపోవడం ఆత్మవిశ్వాస లోపాన్ని సూచిస్తుందని తెలియజేశారు. ద్రౌపది వస్త్రాపహరణ సమయంలోనూ శ్రీ కృష్ణుడు వచ్చి కాపాడుతాడనే ఆత్మ శ్వాసం ద్రౌపదికి ఉండిందని, అయితే తనను తాను రెండు చేతులెత్తి కృష్ణ పరమాత్మకు అర్పించుకోవడం వల్లే నిండు సభలో రక్షింపబడిందని పేర్కొన్నారు. నిజ జీవితం లో ప్రతి క్రీడలోనూ గెలుపు, ఓటములు ఉంటాయని అయితే ఆధ్యాత్మికతలో విజయమే తప్ప అపజయమనేది ఉండదని ఆయన మరోమారు వివరించారు. భక్తి అనేది పై పై మెరుగులకు కాకుండా కృష్ణ భక్తిలో లీనమైపోవాలని హితవు పలికారు. నిరంతరం హరినామ జపంతో ఉల్లాస జీవితంతో పాటు ప్రశాంతతను పొందవచ్చునని ఉపదేశించారు. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన వివిధ సంఘటనలను ఉటంకిస్తూ మరణించిన వారందరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మొన్నటి విమాన ప్రమాదంలో శ్రీమద్భగవద్గీత యథాతతం చెక్కుచెదరకుండా ఉండడం శ్రీ కృష్ణుడి మహాత్మ్యం గా అభివర్ణించారు. అంతకుముందు నగర సంకీర్తన బృందం కృష్ణ కీర్తనలు పాడుతూ గడి వీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. పురుషులు, మహిళలు కీర్తనలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ కృష్ణ భక్తి భావనలో లీనమైపోయారు. ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి మందిరం నుండి శోభాయాత్ర ప్రారంభమై గ్రామ వీధుల గుండా జాతీయ రహదారిని



చేరుకొంది. తిరిగి ఆంజనేయ స్వామి ఆలయంలో సత్సంగం నిర్వహించడంతో పాటు భగవద్గీత పారాయణం చేశారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు ఈరోజు కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు చేయూత

## పిఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది పేదలకు చేయూత లభిస్తుందని పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల ఇరవై వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని, మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందనీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, నరేష్ ముదిరాజు, కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర

## సారె ఘటాల ఊరేగింపు కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె ఘటాల ఊరేగింపు మహోత్సవం కార్యక్రమంలో కూకట్పల్లిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరి గుట్ట సీఐ నర్సింహ లతో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గౌరి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె ఘటాల ఊరేగింపుఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు శ్రీ గౌరి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె ఘటాల ఊరేగింపు మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ లతో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గౌరి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె ఘటాల ఊరేగింపు మహోత్సవం ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,శ్రీ శ్రీ శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు ఊరేగింపు గా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినదని తెలియచేసారు .అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదా యాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకునేందుకు వీలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారని, బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకునేల అన్ని ఏర్పాట్లు మౌళిక వసతులు ప్రభుత్వం కలిపిస్తుందని చైర్మన్ గాంధీ తెలియచేసారు. నిధులు మంజూరు కొరకు దరఖాస్తుకు కావలసిన పత్రాలుదేవాలయం పేరు మీద ఉన్న లెటర్ హెడ్,



దేవాలయం ఫోటోలు(అమ్మవారి ఫోటోలు) ,దేవాలయం స్టాంప్, దేవాలయం పాన్ కార్డ్, దేవాలయం పేరు మీద ఉన్న బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, దేవాలయం రిజిస్ట్రేషన్ పత్రం జిరాక్స్,దేవాలయం చైర్మన్ లేదా కార్యదర్శి ఆధార్ కార్డ్ జిరాక్స్ వంటివి పైన పేర్కొన్న పత్రాలు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి

# నృత్యం,కోలాటం లలిత సహస్రనామం మహోత్సవములు



**కేపీహెచ్బీ కాలనీ జూన్ 15 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి నృత్యం,కోలాటం లలిత సహస్రనామం మహోత్సవములు కూకట్ పల్లి వివేకానంద నగర్ వి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది. నూకాంబిక అమ్మవారి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నుకాంబిక దేవత మూర్తి అమ్మవారి దివ్య దర్శనమును గావించారు. కమిటీ సభ్యులు రాజేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు. అనంతరం కోలాటం నృత్యంలో ప్రతిభ చాటి సేవలందిస్తూ కళను కాపాడుతూ వస్తున్నటువంటి మహిళలను ముఖ్యఅతిథి వడ్డేపల్లి రాజేశ్వరరావు చేతుల మీదుగా వారిని సన్మానించి బహుమతిని ఇచ్చారు. వ్యస్తమైన జీవితంలో వేలమంది ఈరోజు ఉత్సవాల్లో పాల్గొని కోలాటాలతో నృత్యాలతో , పోతరాజుల విన్యాసాలు, సామూహిక శ్రీ లలితా సహస్రనామాలపాన చేస్తూ మీయొక్క ఐక్యతను చాటుతు ఈ ప్రాంగణమంతా కోలాహలంగా భక్తిమయంగా మార్చిన మీ అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని వడ్డేపల్లి అన్నారు. ఇలాగే భవిష్యత్తులో కూడ మరింత ఘనంగా ఉత్సవాలను నిర్వహించాలని కోరుకుంటున్నానీ అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావుని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గురువే జ్ఞాన దీపం తల్లిదండ్రులే దేవుళ్ళు

**- సిద్దేశ్వరానందగిరి మహారాజ్ - వేద పాఠశాల విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు**

**- హాజరైన పలు రాష్ట్రాల విద్యార్థులు, తల్లిదండ్రులు**

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 15:** ఝరాసంగం : గురువు లేనిదే విద్య లేదు. విద్య లేనిదే జ్ఞానం లేదు. అందుకే గురువే జ్ఞాన దీపమని, జన్మనిచ్చి తల్లిదండ్రులే ప్రత్యక్ష దేవుళ్ళు అయితే మనల్ని గురువులు విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి వారు చేస్తున్న కృషి వెలగట్టలేనిదని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 1008 మహామండలేశ్వర్ డాక్టర్. మహంత్ సిద్దేశ్వరానందగిరి మహరాజ్ అన్నారు. ఆదివారం దత్తగిరి మహారాజ్ వైదిక పాఠశాల 2025 సంవత్సరానికి మొదటి విడతగా ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ప్రాంతాలకు చెందిన సుమారు 96 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారికి ఆశ్రమ పీఠాధిపతి, అర్చకులు, ఉపాధ్యాయులు మౌఖిక పరీక్ష నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. రెండవ విడత పరీక్ష ఉంటుందని త్వరలోనే తేదీని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తెలియజేస్తామన్నారు. మొదటి విడతగా పరీక్షలు రాసిన విద్యార్థుల జాబితాను విద్యార్థుల



తల్లిదండ్రులకు త్వరలోనే తెలియజేస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులతో సందడిగా మారింది.

# నూతన పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎమ్మెల్యే.



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 15** హుమ్నాబాద్ గ్రామం శాలికి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు అయిన డ్యాన్ని ఫిల్లింగ్ స్టేషన్ ను జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు ప్రారంభించారు. అనంతరం దేవానంద్ కుమారుడు డానియల్ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, జరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, న్యాల్కల్ మండల మాజీ జెడ్పిటిసి స్వప్న భాస్కర్, మాజీమండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు చంద్రన్న పాటిల్, కైరాత్పటేల్, శ్రీకాంత్ రెడ్డి ,అశోక్, మహమ్మద్ ,అనిల్ ,సుధాకర్ రెడ్డి ,మోహన్ రెడ్డి ,ఉమేష్ పాటిల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ రోజు తల్లిదండ్రులను గౌరవించాలి

## ఎమ్మెల్యే జారె





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను ప్రతిరోజు గౌరవించాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఫాథర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే జారె తన తండ్రి సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలియజేసి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాన్న అనేది కేవలం ఒక బంధం మాత్రమే కాదని మార్గదర్శకుడని పేర్కొన్నారు. నా జీవితానికి బలమైన పునాది వేసి నన్ను ఈ స్థాయికి నడిపించిన మా నాన్న కృషి మరువలేనిదన్నారు. ఈ రోజు నేను ప్రజాసేవలో ఉన్నానంటే ఆయన విలువలే నాకు దారి చూపించాయన్నారు. పిల్లలుగా తల్లిదండ్రులకు సేవ చేయడం మన మొదటి బాధ్యత అని వారికోసం ఈ ఒక్కరోజు ప్రత్యేకంగా జరుపుకోవడం కాకుండా ప్రతిరోజూ తల్లిదండ్రులను గౌరవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేటలో భట్టి విక్రమార్క బర్తడే సెలబ్రేషన్స్

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**



మండల కేంద్రం అశ్వారావుపేటలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, ఇతర నాయకులు కేక్ కట్‌చేసి భట్టికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా కోరుకున్నారు. వారి నాయకత్వ పటిమ, దూరదృష్టి తెలంగాణ రాష్ట్ర ప్రగతికి, ప్రజల శ్రేయస్సుకు నిరంతరం దోహదపడాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు సుంకవల్లి విరభద్రం, అశ్వారావుపేట మండల నాయకులు ప్రమోద్, చిన్నంశెట్టి సత్యనారాయణ, ఫణి, వెంకటరామారావు, ముత్తయ్య, అప్పలరాజు, అశ్వారావుపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరదల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలియజేసిన బాష్పాక యాదగిరి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాష్పక యాదగిరి ఉప్పు ముఖ్యమంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ ని సీఎం అభినందించారు .పార్టీలో మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఇరువురి నేతలు చర్చించారు.

# సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**వరంగల్. జూన్ 14 :**
జూన్ 14 న అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సేవ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో శనివారం అకాడమిక్ హాల్ ఎంజియం హాస్పిటల్ లో రక్తదాన శిభిరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంజియం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న క్షతగాత్రులకు సరైన సమయంలో రక్తం అందక చనిపోతున్నారని అటువంటి వారి కొరకు రక్తదానం చేయడంలో చాలా మంది రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పేద ప్రజలకు పెద్ద దిక్కుగా ఉండే ఎంజియం హాస్పిటల్లో వైద్యం కొరకు వచ్చే అనేక రోగుల కొరకు ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదాన శిభిరం కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరిని అభినందించి ధన్యవాదాలు తెలిపారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ అన్ని దానలలో కన్న రక్తదానం చాలా గొప్పదని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని అన్నారు అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన 18 మంది సేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులను శాలువతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని



అందించినారు. కార్యక్రమంలో సేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్,ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ కోశాధికారి దూలం సందీప్, రోకుల లక్ష్మీ జగన్, అల్లం నాగరాజారెడ్డి సుకుమార్ చంద్ర, కళ్యాణ్, అజయ్, సారంగపాణి,రవి ప్రణయ్, అనిల్, బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ నర్సులు మేరి అనిత, రాజేష్ టెక్నిషియన్లు వీరన్న సమీర్ తదితరులు పాల్గొన్నారు..

# కక్ష సాధింపుతోనే కేటీఆర్‌కు నోటీసులు

**- కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షుడు - వాంకుడొత్ తరుణ్ నాయక్**

**కేసముద్రం ప్రతినిధి జూన్ 15**



రాజకీయ కక్ష సాధింపులతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు నోటీసులు పంపించిందని కేటీఆర్ సేన మహబూబాబాద్ అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్ ఆరోపించారు ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తు బీ ఆర్ ఎస్ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని తరుణ్ నాయక్ గుర్తు చేశారు. ఫార్ములా–ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని తరుణ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఫార్ములా–ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని తరుణ్ నాయక్ వివరించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని చెప్పారు.ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఆయన నాయక్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. పీడీఎస్ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు**

**కేసముద్రం ప్రతినిధి జూన్ 15**




ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని.విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని. పీడీఎస్ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు. ప్రభుత్వని విద్య అధికారులని డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య స్మారక భవన్లో పిడిఎస్యు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు హాజరై మాట్లాడుతూ.... విద్యా సంవత్సరం ప్రారంభం అయినటువంటి ఈ సందర్భంలో చాలా పాఠశాలలు విద్యార్థులకు సమస్యలతో స్వాగతం పలికాయన్నారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా వందకు పైగా పాఠశాలలలో మంచినీటి సౌకర్యం, ప్రహరీ గోడలు, టాయిలెట్స్ లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలకు పక్కా భవనాలు లేక అద్దె భవనాలలో నిర్వహిస్తున్న క్రమంలో విద్యార్థుల సరిపడా గదులు లేక, వెంటిలేషన్ లేక, ఆట స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని అన్నారు తక్షణమే గురుకులాలన్నిటికీ పక్కాభవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి అర్హతతో సంబంధం లేకుండా సీటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టి అక్రమంగా నడుస్తున్న కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలను సీజ్ చేయాలని ఉన్నతాధికాలను కోరారు జిల్లాలో ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను రద్దు చేయాలని కోరారు. బెల్టులు టైలు శూలు కర్కులం పేరుతో నోట్ బుక్స్ పేరుతో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలని కోరారు లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన పిడిఎస్యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు, జిల్లా కోశాధికారి మునగాల మహేష్, జిల్లా నాయకులు యువరాజ్ గణేష్ దిలీప్ జయంత్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై ఈనెల 24న ఎంపీడీవో కార్యాలయ ముట్టడి



**వలిగొండ, జూన్ 15**
ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్ల లబ్ధిదారులను గుర్తించే విషయంలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ వాస్తవ లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఎంపీడీవో కార్యాలయ ముట్టడిని నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాలో మండల వ్యాప్తంగా రాజకీయాలకతీతంగా ఇండ్లు మంజూరుకానీ పేదలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు ఆదివారం పులిగిల్ల గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న బాలరాజు,రాజయ్య స్వామి లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఇండ్లు రాక అనేకమంది పేదలు ఎదురు చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేక గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల పథకంగా మారిందని దీనివల్ల నిజమైన లబ్ధిదారులు ఇండ్లు మంజూరు కాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పునరాఆలోచన చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగలేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ తమ పార్టీ కార్యకర్తలకు లబ్ధి చేకూరె విధంగా వ్యవహరించారని ఇది సమంజసం కాదని రాజకీయ జోక్యం లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఈనెల 24 న నిర్వహిస్తున్న ఎంపీడీవో కార్యాలయం ముట్టడికి ఇండ్లు లేని పేదలు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని వారు రాజకీయాలకతంగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కల్కూరి ముత్యాలు, దుబ్బ లింగం తదితరులు పాల్గొన్నారు.

# నేడు.రైతు వేదికలకు ముఖ్యమంత్రిచే వీడియో కాన్ఫరెన్స్

**మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ. శ్రీనివాస్**

**ఖానాపూర్, జూన్ 15:**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, సోమవారం 16.06. 2025, మధ్యాహ్నం మూడు గంటలకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులచే, మూడవ దఫాలో భాగంగా, రాష్ట్రంలోని 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము, వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమం వానాకాలం 2025 -రైతు భరోసా నిధుల విడుదల మరియు రైతు ఖాతాల్లో ఆన్లైన్లో జమ చేయుట పైన, రైతులను ఉద్దేశించి ప్రసంగము నిర్వహించబోవుచున్నారు. ఖానాపూర్ మండలంలో అశోక్ నగర్ మరియు బుధరావుపేట రైతు వేదికల్లో ఇటీవల నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ప్రభుత్వం అందించడం జరిగింది. ఈ రెండు నూతన వీడియో కాన్ఫరెన్స్ ఉన్నటువంటి రైతు వేదికలతో పాటు, పాత వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ఉన్నటువంటి, ఖానాపూర్ రైతు వేదికలో కూడా ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించవచ్చును. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, సమస్త రైతు సోదరులు ఆయా క్లస్టర్ల రైతు వేదికలలో,అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరనైనది.

# ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



**కేసముద్రం ప్రతినిధి జూన్ 15**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల ప్రకటించిన టిపిసిసి కార్యవర్గంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించిన ఎంబడి రాజేశ్వర్ ని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కంబ్లె సూర్యకాంతం ఖానాపూర్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాశామోళ్ల అశోక్ శేఖర్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఎంబడి రాకేష్ దుదరావు నాయక్ ఆడేలి డైరక్టర్ జగత్ ప్రసాద్ ఆదివారం శాలువా పూల మొక్కలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎంబడి రాజేశ్వర్ సేవలను గుర్తించినా అధిష్టానం ఆయనకు పార్టీలో సమూచిత స్థానం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టాననికి. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిర్మల్ జిల్లా డి సి సి శ్రీహరి రావు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ నారాయణ రావు పటేల్ వారికీ ప్రతేక ధన్యవాదములు తెలియజేసారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**వలిగొండ, జూన్ 15**
వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో ఉషోదయ లేజర్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 85 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చులకే అద్దాలు పంపిణీ చేస్తామని వారు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి 25 వేల రూపాయల విలువ గల కంటి ఆపరేషన్లను 10 వేల రూపాయలకే చేస్తామని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్, డాక్టర్ సికిందర్, వైద్య సిబ్బంది రోమన్, రాణి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా మైనార్టీ నాయకుని సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

**వలిగొండ, జూన్ 15**



వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రవుఫ్ ను ఆదివారం అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బొడిగె సుదర్శన్ గౌడ్ శాలువాతో సన్మానించారు. అనంతరం అబ్దుల్ రవుఫ్ మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా సమాజంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని జర్నలిస్టుల సేవలను కోనియాడారు.

# దేశానికీ రోల్ మోడల్ నిలిచినా రాహుల్ గాంధీ గారి ఆలోచనలే మనకు స్ఫూర్తి

## డీసీసీ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపురం జూన్ 15 :**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా మెజారిటీ స్థానాలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ గెలుపొందటానికి ప్రతి కార్యకర్త కృషి అవసరం అని డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు. ఈ రోజు మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కి క్యాడరే బలం బలగం అన్నారు. మునుగోడు అభిరుద్దికి అన్ని విధాలుగా నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్న మునుగోడు శాసన సభ్యులు గౌ. శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకు నడువాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రము సంక్షేమం, అభిరుద్దిలో ప్రగతి బాటలో నడుస్తుందని అన్నారు. పారిశ్రామికంగా అభిరుద్ది కి పెట్టుబడుల రాబట్టి యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు మెరుగు పరిచడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక అభిరుద్ది జరుగుతుందన్నారు. మారుతున్న సమాజంలో వెనుకబడిన మహిళలలో ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రణాళికలు రూపాకల్పనా చేస్తుందని, యువతలో దాగివునా శక్తి సమర్థ్యలకు, నైపుణ్యలకు తగ్గట్లుగా ప్రోత్సహం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా 2లక్షల రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూ. లకే వంట గ్యాస్ సబ్సిడీ, రాజీవ్ యువ వికాసం, 5లక్షల రూ.. లతో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పేదల గృహ లకు గృహజ్యోతి ఫథకం కింద 200 యూనిట్ల కరెంట్ బిల్లుల మాఫీ, రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణి, రూ. 10 లక్షల తో ఆరోగ్య శ్రీ పథకం,పంపిణి అందిస్తూ ఒక్కొకటిగా అమలు చేస్తూన్నా ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది, మంత్రులదని అన్నారు. ఈ పథకాలలో టెక్నీకల్ ప్రాబ్లంతో రాణి ప్రజలు సంబంధిత ఆఫీసుల లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రాబోయే రోజులల్లో కొత్త రేషన్ కార్డులు, మహిళకు మహాలక్ష్మి పథకం తో పాటుగా అందించడం తోపాటుగా రైతు భరోసా నిధులు విడుదల చేయుటకు అధికార యంత్రంగం నిమగ్నమైందని అన్నారు. సీఎం రేవంతరెడ్డి పాలనలో అమలు చేస్తున్న ప్రజాదరణ పొందిన పథకాలపై విపక్షాలు విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనలో బడుగులు వెనుకబడిన వర్గాల ప్రజలు 10యేండ్లు కష్టాలను భరించారాని అన్నారు. ఎన్నికలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాని ఎదురుకునే దమ్ము బీ ఆర్ ఎస్ పార్టీకి గాని, బీజేపీ పార్టీకి గాని లేదని అన్నారు. ముఖ్యంగా భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ ఆలోచనల్తో తెలంగాణాలో కుల గణన చేసి మోడీ ప్రభుత్వానికి సవాల్ చేయడం జరిగిందని అన్నారు. దేశానికీ రోల్ మోడల్ గా రాహుల్ గాంధీ అని ప్రపంచ మేధావులు ప్రశంసలు కురిపిస్తున్నారని అన్నారు. ఇకనైనా మత విద్వేషాలు మోడీ ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. కేంద్ర బీజేపీ పాలనలో దళితులు, వెనుకబడిన జాతులు కు మాన ప్రాణాలకు రక్షణ లేక హత్యలు, మానభంగాలు , దోపిడీకి, బహిస్కరణాలకు గురి అయ్యారని ఆవేదన వెల్లిబుచ్చారు. గాంధీ, నెహ్రూల స్ఫూర్తి, ఇందిరా రాజీవ్ ల పాలనతో ప్రజా పాలనా దిశగా అభయహస్తం తో ఈ దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా తోడుగా ఉంటుందని అన్నారు. పార్టీ గెలుపు కొరకు కష్టపడ్డా కార్యకర్తలకు నాయకులకు, మంచి గుర్తింపు పొందుతరాని అన్నారు. ఈ సమావేశంలో డీసీసీ కార్యదర్శిలు నోముల మాధవరెడ్డి, ఏపూరి సతీష్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటో తు శ్రీనివాస్ బాత్కా శేఖర్ యాదవ్, జక్కుల యాదయ్య బొల్లేపల్లి బిక్షం గౌడ్ రాస మల్ల గాలయ్య మహేశ్వరం విగ్నేష్, యువజన కాంగ్రెస్ నాతి లక్ష్మణ్ గౌడ్, ఎర్రోళ్ల లింగస్వామి, షకీలామెట్ల హేమంత్ మందు గుల రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్ల మోది ప్రభుత్వం సంకల్పంతో సాకార కార్యక్రమం

**కేసముద్రం, జూన్ 15:**
భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహించిన 11 ఏళ్ల మోదీప్రభుత్వం-సంకల్పంతో సాకారం కార్యక్రమాలలో భాగంగా కేసముద్రం మండల కేంద్రం లోని లక్ష్మి సాయి గార్డెన్ లో మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పునుతల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యశాల కార్యక్రమాల ప్రారంభం సందర్భముగా పహల్గాం , ఆపరేషన్ సిందూర్,అహమ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికోసం మౌనం పాటించి నివాళు లుఅర్పించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షడు తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లో అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోందని,కేవలం11 ఏండ్లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ విశేష కృషి వలన జిడిపిలో నాలుగో స్థానానికి ఎగ బాకడమే కాకుండా దేశంలోని 27 కోట్ల మంది పేద ప్రజలను పేదరికం నుంచి దూరం చేసే మధ్యతరగతి ప్రజలుగా మార్చిన గొప్ప నాయకుడు మన నరేంద్ర మోడీ ని అయన చేపడుతున్న దేశాభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అంతేకాకుండా ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా వైరస్ వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడిన గొప్ప నాయకుడని అన్నారు.మిషన్ స్వచ్ఛ భారత్ ద్వార మరగు దొడ్ల నిర్మాణం చేసి భారత మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని,పరిసరాల పరిశుభ్రత తో భారత ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తిసుకున్నారని గుర్తు చేసారు..మహిళా కు బేటీ బచావో బేటీ పఢావో,ప్రధాన మంత్రి ఉజ్వల ప్రణాళిక ద్వార ఉచిత గ్యాస్ పంపిణి,పి ఎం ముద్రా యోజన ద్వార చిరు వ్యాపారులను ప్రోత్సహించారని అన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (పిఎం -కిసాన్ యోజన)ద్వారా చిన్న మరియు సన్నకారు రైతులకు సంవత్సరానికి రూ. 6,000 వరకు కనీస ఆదాయ మద్దతును అందిస్తూ ఆదాయ సహాయాన్ని అందిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీ గారిదేనని అన్నారు..కేంద్ర ప్రభుత్వం చిన్న మరియు సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరే విదముగా భారతదేశంలోని వ్యవసాయ సమాజంలో దాదాపు 85 శాతం ఉన్న రైతుల సమూహానికి మద్దతు ధర ద్వారా రక్షణ కల్పిస్తున్న ఘనత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని, 2025 లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తొలి నిర్ణయం కష్టజీవులైన రైతులకు అంకితమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించటం అయన రైతులు పక్షపాతి అని గుర్తు చేసారు.ప్రధానమంత్రి



కిసాన్ ఉర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ యోజన లేదా పీఎం కుసుమ్ యోజన ద్వారా రైతులు వ్యవసాయం కోసం సోలార్ వ్యవసాయ పంపులను ప్రతీ రైతుకు కేంద్రం 60 శాతం తగ్గింపు ఇస్తుందని వివరించారు..పెహల్గాం తీవ్రవాద దాడిలో పాల్గొన్న ముష్కర మూకలకు,తీవ్రవాద అనుకూల పాకిస్తాన్ కు సరైన బుద్ధిచెప్పి ప్రపంచానికి భారతదేశ యుద్ధ శక్తిని తెలియజేశారని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి వికసిత్ భరత్ లక్ష్యంగా భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. కుల మతాలకతీతంగా తీసుకు వచ్చిన ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భముగా మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసి న అభివృద్ధి పథకాలు,సాధించిన ఆరి?క ప్ర గతి ఫలాలను, ప్రభుత్వం అమలు చే సిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించి ప్రజలకు చేప్పాల న్నారు.. మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి మాట్లాడుతూ.. గ్రామగ్రామాన పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నాయకులు,కార్యకర్తలు వారీ కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు.ఈ కార్యక్రమం ఆగస్టు 15 వ రకు దాదాపు 40 రోజుల పాటు మొక్కలు నాటే కార్యక్రమం చేయాలన్నారు.ఈ నెల 23 న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి,బోనగిరి ఉపేందర్,సీనియర్ నాయకులు మంగిశెట్టి నాగయ్య,ఎలబొయిన కర్ణాకర్,బండి వెంకన్న,బండి శ్రీనివాస్,చేలగోల వెంకటేష్, పూర్ణకంటి భాస్కర్,బేతి వెంకన్న,జాతోత్ రమేష్, జాతోత్ సురేష్,సింగంశెట్టి మధుకర్,బానోత్ సంపత్, చంద్రకళ,భుక్య వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణతో మారుమోగిన వెంకటేశ్వరుడి ఆలయం..

**అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరుడి కల్యాణోత్సవం..**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..**

**కేసముద్రం ,జూన్ 15 :**
అంగరంగ వైభవంగా శ్రీ భూనీలాసమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల అమీనాపురం గ్రామంలో కొలువుతీరిన శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయ అర్చకులు వేదమంత్రోచరణల నడుమ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఆయా గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని.. గోవింద నామస్మరణ చేశారు. సాయంత్రం పురవీధులలో అత్యంత భక్తిశ్రద్ధలతో కోలాటాల నడుమ స్వామి వారిని ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ భూ నీలాసమేత వేంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు దేవాలయ అభివృద్ధికి రూ.20 లక్షలు తన వంతుగా ఇస్తానని భక్తుల సమక్షంలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం మురళి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్ కి భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కోశాధికారి కొయాగూరి యాకుబ్ రెడ్డి, బచ్చు పరమేశ్వర్, బాణాల నాగరాజు, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపికలో అవకతవకలు..

## కేటీఆర్ సేన మండల అధ్యక్షులు కొండపల్లి రాకేష్ రెడ్డి

**కేసముద్రం, జూన్ 15 :**



కేసముద్రం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయం లో కేటీఆర్ సేన మండల అధ్యక్షులు కొండపల్లి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు నిజమైన అర్హులను వదిలి అక్రమ పద్ధతుల్లో వారికి నచ్చిన వారికి కట్టబెడుతున్నారు నిజమైన అర్హులను కాదని ఆర్థికంగా స్థిరపడిన వారికి వారికి సన్నితగా వున్న వాళ్లకు కట్టబెడుతున్నారు అని వారు అన్నారు..అలాగే ఎంతో మంది పేదలు ఈ కాంగ్రెస్ భూటకపు మాటలు మోసపూరిత హామీలు నమ్మి వారి చేయని వారే కలుచుకున్నారు అని నిజమైన లబ్దిదారులకు న్యాయం జరగాలని నిజమైన లబ్దిదారులను ఎప్పిక చేసే వరకు టిఆర్ఎస్ పార్టీ పేదల తరుపున పోరాడుతుంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ఫాదర్స్ డే శుభాకాంక్షలు.. డాడీ...

**కేసముద్రం, జూన్ 15 :**



ఫాదర్స్ డే ఆదివారం నాడు పురస్కరించుకొని సామాజిక జాతీయ భావం గల నికార్సైన ఉద్యమ నేత,నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ను ఆయన కుమారులు చంద్రశేఖర్,రాజశేఖర్ లు కలిసిశాలువతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.. నాన్న అంటే? భారం,బాధ్యత మోసే మహోన్నతమైన వెలకట్టని వారని,నాన్న ప్రేమలో వాత్సల్యాన్ని,ఆప్యాయతను గుర్తుచేసుకునే అరుదైన సందర్భం అని బిడ్డను కనే తల్లి పేగు బంధం అయితే ఆ బంధానికి భారం,బాధ్యత మోస్తూ కంటికి రెప్పలా కాపాడుకునేది తండ్రి మాత్రమే... తండ్రి తిన్న, తినకపోయినా,చదివినా, చదవకపోయినా, ఉద్యోగం ఉన్న లేదా నిరుద్యోగి అయినా,వ్యవసాయం,కర్షక,కార్మిక కూలి అయిన పిల్లలకు ఉన్నత భవిష్యత్తు కి పూలబాట వేసేది తండ్రి మాత్రమే..అందుకే నాన్న పిచ్చి ప్రేమకు వెలకట్టలేము మా నాన్న మా ధైర్యం! అని చిన్న వయసులో ఇలా పిల్లలు అనడంతో శ్రీనివాస్ నాయక్ కళ్ళలో ఆనందభాష్పాలు కొసమెరుపు..ప్రతి బంధాలు, బంధుత్వాలు ప్రేమానురాగాలతో, ఆప్యాయ తతో కలిసి ఉండాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

# ఓటర్ల తుది జాబితాను ప్రకటించిన మున్నూరు కాపు సంఘం



**కేసముద్రం, జూన్ 15:**
మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సంఘం ఎన్నికలు హైదరాబాదులో ఈనెల 29వతేదీన జరుగుతాయని మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నీలం శ్రీనివాస్ చందా గోపి, జిల్లా ప్రధాన సలహాదారు తుంపిల్ల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందుకు సంబంధించి జూన్ నెల 6వ తేదీన ప్రకటన విడుదల చేయడం జరిగిందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికల కమిషన్ సభ్యులు తెలిపారు.దీంతో ఆ రోజు నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగాఆదివారం ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ముందుగా ప్రకటించిన మాదిరిగానే సంఘం ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం యధాతథంగా జరుగుతాయని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**రామన్నపేట, జూన్ 15**
యాదగిరిగుట్ట మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులను గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరీ ఐ శంకుస్థాపన చేసిన మెడికల్ కాలేజీని అదే స్థలంలో నిర్మించకుండా వేరే ప్రదేశమునకు మార్చడాన్ని కి ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రామన్నపేట పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. దీనికి నిరసనగా రామన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు స్టేషన్ వద్దకు వెల్లి నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,ఎండి అమీర్, జిల్లా నాయకులు ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,నాయకులు వంగాల యాదయ్య, బొడ్డుపల్లి రాజు, నరసింహ, సైదులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# మెరిసిన గిరిజన తేజం..

## తొలి మహిళా ఆర్టీసీ డ్రైవర్‌గా రికార్డ్..!



ప్రైవేట్‌గా 10వ తరగతి పాసైన సరిత, హెవీ మోటార్ డ్రైవింగ్ లైసెన్స్ పొందింది. అనంతరం హైదరాబాద్‌లోని బంధువుల ఇంట్లో ఉంటూ బస్సు డ్రైవింగ్ నేర్చుకుంది. ఆజాద్ ఫౌండేషన్ సహకారంతో సరిత ఢిల్లీకి వెళ్లి కొన్నాళ్లు కారు నడిపింది. 2015లో ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పోరేషన్ (డీటీసీ)లో బస్సు డ్రైవర్‌గా సరిత సెలక్ట్ అయ్యింది. ఢిల్లీ ట్రాన్స్‌పోర్టులో సరిత ఒక్కరే మహిళా డ్రైవర్. దేశంలోనే అత్యధిక వాహనాల రద్దీ కలిగిన ఢిల్లీలో 185 కిలోమీటర్ల దూరం బస్సు నడిపింది. మొట్ట మొదటి మహిళా బస్సు డ్రైవర్ గా చరిత్ర సృష్టించిన సరిత, 2018లో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రత్యేక పురస్కారం అందుకుంది. అంతకు ముందు 2017లో తెలంగాణ ప్రభుత్వం తరపున కుమ్రం భీం అవార్డును కూడా సరిత అందుకుంది. దేశంలోని ప్రముఖ సంస్థలు, వ్యక్తుల నుండి ఎన్నో అవార్డులు, రివార్డులను సొంతం చేసుకుంది.

విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ.. ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు. 'మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ.. మారుమూల తండాలో పుట్టి, పెరిగిన గిరిజన బిడ్డ.. ప్రగతి రథం స్టీరింగ్ చేతపట్టి చరిత్ర సృష్టించింది.

ఆకాశంలో సగం.. అవకాశం సగం.. అన్నింటా సగం భాగం.. అంటూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు సత్తా చాటుతున్నారు. దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ.. ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు. 'మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ.. మారుమూల తండాలో పుట్టి, పెరిగిన గిరిజన బిడ్డ.. ప్రగతి రథం స్టీరింగ్ చేతపట్టి చరిత్ర సృష్టించింది. దేశంలోనూ, తెలంగాణలోనూ తొలి మహిళా ఆర్టీసీ డ్రైవర్‌గా రికార్డులకెక్కింది. ఇటీవలే ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ ఆర్టీసీలో చేరింది. తొలిరోజు ఎంజీబీఎస్ నుంచి మిర్యాలగూడకు బస్సు నడిపి శభాష్ అనిపించుకుంది. ఆ గిరిజన తేజం ఎవరో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని ఉమ్మడి వావిళ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సీత్యాతండాకు చెందిన వాంకుడోతు రాంకోటి, రుక్కా దంపతులకు ఆరుగురు సంతానం. ఐదో సంతానమే సరిత. నలుగురు ఆడపిల్లల పెళ్ళికి ఉన్న మూడు ఎకరాల భూమిని అమ్మేశాడు రాంకోటి. కుటుంబ పోషణకు తండ్రికి చేదోడు వాదోడుగా ఉండేందుకు సరిత తొలుత ఆటో డ్రైవర్‌గా మారింది. ఆకతాయిల అల్లరి ఎక్కువ కావడంతో తన ఆహార్యాన్ని మార్చేసుకుంది. జుట్టు కత్తిరించుకుని ప్యాంటు, షర్టు ధరించి మగరాయుడిలా తయారైంది. ఐదేళ్లు సంస్థాన్ నారాయణపురం నుంచి సీత్యాతండా వరకు ఆటో నడిపింది.

ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ లో పనిచేసిన సరితకు 18 వేల రూపాయల నెలసరి వేతనం సరిపోలేదు. మరోవైపు తల్లిదండ్రులు వృద్ధాప్యంతో ఉండడంతో తిరిగి సొంతూరు తండాకు చేరుకుంది. స్థానికంగా ఉపాధి కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో టీవీ9 చొరవతో ప్రజాదర్బార్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సరిత కలిసింది. తెలంగాణ ఆర్టీసీలో ఉపాధి కల్పించాలని వేడుకుంది. స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ లకు వీడియో కాల్ చేసి దేశంలోనే తొలి మహిళా బస్సు డ్రైవర్ సరితకు ఉపాధి కల్పించాలంటూ కోరారు. మంత్రి కోమటిరెడ్డి సిఫార్సు మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో టీఎస్ఆర్టీసీలో ఉద్యోగం సంపాదించింది. దీంతో అధికారులు ఆమెకు హైదరాబాద్ డిపోలో పోస్టింగ్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్‌గా చేరి.. తొలి మహిళా బస్సు డ్రైవర్‌గా రికార్డు సొంతం చేసుకుంది. ఆమె ఎంజీబీఎస్ నుంచి మిర్యాలగూడ వరకు నాన్‌స్టాప్ బస్సు నడిపారు.

ఢిల్లీలో కన్నా సొంత రాష్ట్రంలో పని చేయడం సంతోషంగా ఉందని సరిత చెబుతోంది. తనకు డ్రైవర్‌గా అవకాశం కల్పించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. తన ఉపాధి కోసం చొరవ తీసుకున్న టీవీ9 కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పింది. ప్రస్తుతం హైదరాబాద్ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్నానని, తెలంగాణలో తొలి మహిళా డ్రైవర్ గా రికార్డులు ఎక్కడం సంతోషంగా ఉందని చెబుతున్నారు. ఆర్టీసీ బస్సులో మహిళా కండక్టర్ల సేవలను చూశాం కానీ, తొలి తెలంగాణ మహిళ ఆర్టీసీ డ్రైవర్ గా సరిత సేవలు చాలా బాగున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. సరితకు మహిళా ఆర్టీసీలో డ్రైవర్ గా అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి ప్రయాణికులు ధన్యవాదాలు చెబుతున్నారు. సరిత చాలా బాగా డ్రైవింగ్ చేస్తోందని ప్రయాణికులు చెబుతున్నారు.

# ఇక సెలవు..



**నర్సంపేట, జూన్,15:**
దాత ,ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ దొడ్డమోహన్ రావు గారి మరణం పట్ల చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను .తను పుట్టి పెరిగిన నర్సంపేట ప్రాంత అభివృద్ధికోసం మరియు సేవా కార్యక్రమాల కోసం తన దాతృత్వాన్ని చాటుకున్న గొప్ప మానవతావాది.తన స్వగ్రామం చెన్నా రావుపేట మండలంలో ని లింగగిరి గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయాన్ని పునర్నిర్మించి,గుట్టా చుట్టూ భక్తుల కోసం అనేక మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయడమైనది పేదల వివాహానికై కళ్యాణ మండపం నిర్మించారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందించారు.రాష్ట్రంలోని మొదటిసారిగా కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమానికి మొదటి దాతగా లింగగిరి గ్రామంలో చెరువులను అభివృద్ధి చేశారు. నర్సంపేట పట్టణంలోని జిల్లా హాస్పిటల్ మరియు మెడికల్ కళాశాల నిర్మాణానికి దాతగా 20 ఎకరాల స్థలాన్ని అందించి పేద ప్రజల వైద్యం కోసం తన మానవతా హృదయాన్ని చాటారు మాదన్నపేట కట్టపైన శివాలయాన్ని పునర్మించి తన దైవభక్తిని చాటుకున్నారు. మాదన్నపేట గ్రామాన్ని దత్తతగా తీసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి నా ప్రతి ఆలోచనలలో భాగమై విద్య, వైద్యం మరియు దైవ కార్యక్రమాలలో తన దాతృత్వాన్ని చాటుకొని నియోజకవర్గ అభివృద్ధికి గొప్ప సహాయ సహకారాలు అందించిన మానవతవాదిని కోల్పోవడం దురదృష్టకరం, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను.దొడ్డ మోహన్ రావు గారి అంత్యక్రియలు ఈరోజు ఉదయం 12:00 గంటలకు హైదరాబాదులోని ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో జరుగుతాయి.

# పంచాయతీరాజ్ వ్యవస్థలో పాతుకుపోతున్న అవినీతి

**అధికారుల చేతివాటం .... పారదర్శకత లోపించిన పనులు**

**మానుకోట జిల్లాలో పేరుకుపోతున్న అవినీతి పంచాయతీ పై ప్రత్యేక కథనం**



**బయ్యారం, జూన్ 15**
జిల్లాలో అవినీతి పంచాయతీరాజ్ అధికారుల చేతివాటం తో అభివృద్ధి పనులు పారదర్శకత లోపిస్తునట్టుగా కళ్లెదుటే కనిపిస్తుంది జిల్లాలో గత వర్ష కాలంలో పాడైపోయిన రోడ్లు ఇతర పనులకు స్వయానా ముఖ్య మంత్రి నిధులు ప్రకటించిన అధికారులు కాంట్రాక్టర్లు పర్సంటేజీల లెక్కన ప్రజా ధనాన్ని బుక్కరాని తేటతెల్లంగా కనిపిస్తుంది రోడ్లు కల్వర్టులు ఇతర చిన్న చితక పనులకు అధికారులు దొరికినకాడికి దోచుకున్నట్టు సమాచారం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఇక్కడే ఏ .ఈ గా పదోన్నతి తో డి. ఈ గా మారి ఎదురులే కుండా చక్రం తిప్పుతున్నారు ఓ అధికారి గత ప్రభుత్వంలో అణిగిమణిగి వుంది బి ఆర్ ఎస్ నేతల కార్ల ఈ ఎం ఐ కట్టిన అధికారి నేడు కట్టిన సొమ్ము రికవరీ కోసం అడ్డగోలుగా సంపాదిస్తున్నాడనే గుసగుసలు వినిపిస్తున్నాయి కాంట్రాక్టర్లు సర్పంచులు వద్ద నుంచి డబ్బులు వాసులు చేయడానికి కార్యాలయ ప్రయివేట్ ఉద్యోగులను పెట్టుకొని వసూలు చేస్తునట్టు సమాచారం అంతే కాకుండా కార్యాలయం కాకూండా వ్యక్తిగతంగా ఒక ఆఫీస్ ఓపెన్ చేసి ప్రయివేట్ ఉద్యోగులను అందులో ఉంచి



సెటిల్మెంట్లకు తేరా తీసినట్టు సమాచారం .ఇటీవల తొవ్వ పత్రిక సవివర విషయాలతో త్వరలో ఆధార పూర్వకంగా వెల్లడించడానికి సిద్ధమవుతుంది ఇప్పటికే దీనిపై సమాచార హక్కు ద్వారా వివరాలు తీసుకోగా సంబంధిత శాఖ ఇవ్వకపోడమే జాప్యానికి కారణంగా తెలుస్తుంది ఇటీవల సమాచార హక్కు చట్టం వివరాలు ఇవ్వడమలేదనే వార్తను కూడా తెలియజేస్తున్నాం

## నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

**-మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు**
**- సూరం సుధాకర్ రెడ్డి**



**బయ్యారం, జూన్ 15**
వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలర్ నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని, వ్యవసాయ అధికారుల సలహాల సూచనల మేరకు రైతులు మెలుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కాంగ్రెస్ నాయకులు, బయ్యారం మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లా డుతూ ట్యాగ్ ఉన్న బస్తాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. విత్తన బస్తాపై, ప్యాకెట్లపై గడువు తేదీ,రకం పేరు,లాట్ నెంబర్లు చూసుకోవాలన్నారు. కొనుగోలు బిల్లుతోపాటు విత్తన రకం, గడువుతేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రశీదు తీసుకోవాలని తెలిపారు.విత్తన కొనుగోళ్లలో రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డీలర్లు చెప్పే ఆఫర్లు, మాయమాటలను నమ్మి మోసపోవద్దని,విత్తనాలు పెట్టిన తరువాత కూడా రసీదులు,ఖాళీ ప్యాకెట్లు భద్రపరుచుకోవాలన్నారు.

## కేటీఆర్ కు నోటీసులు పంపించడం దుర్మార్గమైన చర్య

**- మండల బీఆర్ఎస్ అధ్యక్షులు తాత గణేష్**

**బయ్యారం, జూన్ 15**



సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుకు ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు జారీ చేపిస్తున్నారని ఇది దుర్మార్ధమైన చర్య అని బయ్యారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత గణేష్ ఓ ప్రకటనలో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫార్ములా ఈ రేస్ కోసం హెచ్ఎండీఏ ఖాతా నుంచి పంపిన 44 కోట్లు సంస్థ అకౌంట్లోనే ఉన్నాయని కేటీఆర్ స్పష్టం చేసినప్పటికీ వాటిని వెనక్కి తెప్పించడం చేతకాని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఏసీబీ ద్వారా కేటీఆర్ కు నోటీసులు పంపారని విమర్శించారు.హైదరాబాద్ నగరానికి, తెలంగాణకు ఎంతో పేరు తెచ్చిన ఫార్ములా ఈ రేస్ ను అర్ధాంతరంగా రాజకీయ దురుద్దేశంతో రద్దు చేసి ఆ సంస్థ వద్ద ఉన్న రూ.44 కోట్ల ప్రజాధనాన్ని వెనకి తెచ్చే ప్రయత్నాన్ని ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారని మండిపడ్డారు.నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేం దుకు కుట్ర చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.

## సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- మాజీ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి**



**బయ్యారం, జూన్ 15**
సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,జగ్గు తండ మాజీ ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటిస్తూ మంత్రి వర్గ విస్తరణ చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో దళిత వర్గానికి చెందిన వారికి నలుగురికి,బిసి వర్గానికి చెందిన ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా కులాల వారిగా జనాభా ప్రాతిపదికన పదవులు ఇస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకోని మంత్రి పదవులు ఇవ్వడం హర్షణీయమని చెప్పారు.మంత్రి వర్గ విస్తరణతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రుజువైందని అన్నారు.

## సనాతన సుశృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**బయ్యారం, జూన్ 15**




ప్రముఖ సినీ సంగీత దర్శకుడు చక్రి, వారి తండ్రి వెంకట్ నారాయణ జయంతి లను పురస్కరించుకొని సనాతన సుశృత ఫౌండేషన్, సుశృత హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ రవీందర్ చౌకిధర్ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శాసనమండలి సభ్యులు శ్రీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్రి మధ్యతరగతి కుటుంబంలో జన్మించి అనతికాలంలోనే అనంత కీర్తి ప్రతిష్టలు సాధించి సంగీత రంగంలో ఉన్నత స్థితికి చేరుకున్నారని ఎందరో భావిభారతం సంగీత దర్శకులకు ఆదర్శంగా నిలిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీమణి తక్కెళ్ళపల్లి సంధ్యారాణి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారినేని రఘు జెర్రిపోతుల వెంకన్న ఎడ్ల వేణు మంగళంపల్లి కన్న శంకర్ కర్పూరపు గోపి కొండపల్లి కరుణాకర్ రెడ్డి మడత వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## పడగొట్టిన ప్రజాస్వామ్యం..

# తొడగొడుతోంది !



చాలాకాలం తరవాత అంటే...పదేళ్ల తరవాత పార్లమెంటులో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. గతంలో లాగా ప్రధాని మోడీ కాలర్ ఎగరేసే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి మెజార్టీ లేకపోవడంతో..చిన్నచూపు చూసిన నేతల ముందు మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే విపక్షం కూడా బలంగా ఉంది.దేశ ప్రజాస్వామ్యంలో ఇదో మార్పుగా చూడాలి. అందుకే పార్లమెంటులో చర్చలకు అవకాశం వస్తోంది. విపక్ష సభ్యులు స్వేచ్ఛగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా విపక్ష సభ్యులకు గౌరవం ఇచ్చి వారిని చర్చలో పాల్గొనేలా చేస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో భాగంగా విపక్షనేత రాహుల్, సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పార్లమెంటులో నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో తప్పులు తీసేస్తే..నిజాలు కూడా చాలా ఉన్నాయి. వారి విమర్శలను సూచనలుగా తీసుకుంటే ప్రజలకు మేలు కలుగుతుందని మోడీ గుర్తించాలి. పార్లమెంటులో ఈ పరిణామం ఇక బిజెపిలో కూడా రావాల్సి ఉంది. ఎందుకంటే బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. ఏ అంశంపైనా, తీసుకునే నిర్ణయంపైనా పార్టీలో చర్చించిన దాఖలాలు లేవు. గత పదేళ్లుగా నిరంకుశ విధానాలు సాగాయి. దేశం ఎటు పోతుందో ..ఏ నిర్ణయం తీసుకుంటున్నారో కూడా తెలియదు. ఎంతో హుందాగా, దేశం కోసం వాజ్‌పేయ్, అద్వానీ లాంటి వారు భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసి,ప్రజల్లో కొత్త ఆశలను నింపారు. బిజెపిని ప్రజాస్వామ్య పార్టీగా, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీగా తీర్చిదిద్దారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. పెద్దలంతా తెరమరుగయ్యారు. పాతతరం నేతలకు ప్రవేశం లేకుండా చేశారు. ఒక క్రమపద్ధతిలో వారిని తప్పించారు. పార్టీలోనూ,పార్లమెంట్ లోనూ సీనియర్లు అన్న వాసన లేకుండా చేశారు. ఇప్పుడు పార్టీలో ఇద్దరి పెత్తనమే సాగుతోంది. అందుకే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడ్డది. చాయ్‌వాలాగా చెప్పుకుంటున్న మోడీ అధికారం చేపట్టిన తరవాత చేస్తున్న విన్యాసాలతో భారత ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. గత యూపిఎ ప్రభుత్వాన్ని గద్దె దింప, మోడీని అందలం ఎక్కించినందకు పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్యాస్ ధరలు, జిఎస్టీ వాతలు చాలు.. ఈ దేశ ప్రజలు ఎంతగా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారో చెప్పడానికి. ఇకపోతే నిరుద్యోగం ఎలాగూ పెరిగింది. ఉద్యోగ కల్పన లేదు. చివరకు ఆర్మీలో కూడా అగ్నివీర్ పథకం పేరుతో నాలుగేళ్ల సర్వీస్‌తో ఉద్యోగాల భర్తీ మొదల య్యింది. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నద ఇచూడాలి. ఇకపోతే ఉద్యోగాల భర్తీ అన్నదే మర్చి పోయారు. సంస్థలను తెగనమ్మేయడం, బ్యాంకులను ముంచినోళ్లు దేశం దాటివెళ్లినా..చూస్తూ ఉండడం చూస్తున్నాం. ప్రజలు మామూలు బట్టలు కూడా కట్టుకోలేని దుస్థితిలో ఉంటే మోడీ మాత్రం ఖరీదైన సూట్లు వేస్తుంటారు. కట్టిన బట్ట మళ్లీ కట్టకుండా రంగురంగుల ఖరీదైన బట్టలు వేస్తున్నారు. చాయ్ అమ్మిన వ్యక్తి ఇంతగా ఎదిగనందుకు భారతీయ ప్రజలు ఆనందించాల్సిందే. అలా అందరూ ఎదిగితేనే మనదేశ జిడిపి, ఆర్థిక వ్యవస్థ బాగా ఎదిగినట్లుగా మోడీ ఎప్పుడు గుర్తిస్తారో చూడాలి. ఈ క్రమంలో పదేళ్ల కాలం గిర్రున తిరిగింది. అయోధ్య, 370 ఆర్టికల్ పేరు చెప్పి ఓట్లు అడిగినా ప్రజలు నమ్మలేదు. మోడీ పాలనలో నిజాయితీ లేదని గుర్తించారు. అందుకే అయోధ్యలోనూ ఓడించారు. ఇవన్నీ సత్యాలు. ఈ సత్యాలు మాట్లాడితే మోడీకి కోపం వస్తుంది. గత పదేళ్లలో విపక్షం గట్టిగా లేకపోవడం వల్ల వారిని గెంటివేసి పాలన చేశారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భారత ప్రజాస్వామ్యం గొప్పదనం ఇప్పుడు కనిపిస్తోంది. గడచిన పదేళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపే అవకాశం వచ్చింది. రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించిన అతిశయాలను ఎండగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన రాష్ట్రపతి ప్రసంగం సొంత డబ్బా కొట్టుకునేలాపాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోషులను శిక్షిస్తామనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. పేపర్ లీక్ దోషుల్లో ఇసుమంత భయం కూడా లేకుండా పాలన సాగుతోంది. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలను లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా ప్రస్తావించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని పదేపదే విమర్శిస్తున్నా వాటిగురించి ప్రస్తావించ కుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటెన్ చేయడం, సభలో హోంమంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ ఇక గతంలో చూశాం. గత పదేళ్లుగా దేశంలో మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకున్న అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్ చట్టం ఇంకా ఆచరణకు రాకపోయినా మహిళా సాధికారతకు ఎంతగానో కృషి జరిగిందని చెప్పుకోవడం దారుణం. వ్యవసాయ చట్టాలను తేవడం, వదిలించుకోవడం కూడా జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీలను తుంగలో తొక్కారు. అందుకే ప్రజలు గడచిన రెండు సాధారణ ఎన్నికలకు భిన్నంగా బిజెపికి సొంతంగా మెజార్టీని ఇవ్వలేదు. అయినా మోడీ-అమిత్ షా ద్వయం గతంలో మాదిరిగానే పాలన సాగించా లని ప్రయత్నిస్తున్నారు. అందుకే బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్మొహమాటంగా అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్దాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదా లో తొలిసారిగా మాట్లాడారు. నిజంగా గతంలో ఇలా మాట్లాడే అవకాశం ఎవరికీ లేదు. ఇప్పుడు విపక్ష సభ్యులు మాట్లాడే అవకాశం తెచ్చుకున్నారు. అధికార కూటమితో తలపడేంతగా విపక్ష బలం పెరిగింది. రాహుల్, అఖిలేశ్ యాదవ్ల ప్రసంగంలో పచ్చి నిజాలు ఉన్నాయి. ప్రజలు ఆకలిబాధలు లెక్కలేయాని అఖిలేశ్ చేసిన వ్యాఖ్యలు దేశంలోని పరిస్థితులకు అద్దం పట్టింది. జిడిపి లెక్కలు, దేశం ఆర్థికంగా ఐదో స్థానంలో ఉందన్న లెక్కలు అబద్దాలని తేల్చేశారు. మొత్తంగా ప్రజాస్వామ్యం తలెత్తుకుంది. అందుకు పార్లమెంటులో సాగుతున్న ప్రసంగాలే నిదర్శనంగా చూడాలి.

# డిజిటల్ అరెస్టులు..పారాహుషార్..!

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు. వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.


# సత్వర న్యాయం.. చట్టాల లక్ష్యం కావాలి !



బాధితులకు న్యాయం చేయడంతో పాటు..సత్వర న్యాయం మన చట్టాల లక్ష్యం కావాలి. పాలకులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న చట్టాలను కూడా చర్చించాలి. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్న భావన ప్రజల్లో రావాలి. రాజకీయ నాయకులు చట్టాల నుంచి తప్పించుకోకుండా కఠిన చర్యలు తీసు కోవాలి. ఆ మేరకు చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఉదాహరణకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు సంబంధించి విచారణలు వేగవంత కావాలి. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను పూర్తిగా సంస్కరించి భారతదేశానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. ఐపిసి, సిఆర్‌పిసిల స్థానంలో కొత్తగా తీసుకుని వచ్చిన చట్టాలను స్వాగతించాల్సిందే. ఓ రకంగా చెప్పాలంటే భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. జీరో ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి వచ్చాయి.. వీటిని తేవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారు. దీంతో ఇక వలస పాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని తెలిపారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. ఇందుకు అనుగుణంగా ఖచ్చితంగా పనిచేయాల్సి ఉంటుంది. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్ర చర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించారు. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. రద్దయిన ఐపీఎస్‌లో కొన్ని సెక్షన్లు సంక్లిష్టంగా ఉండేవి. ఏ నేరం ఏ సెక్షన్ కిందకు వస్తుందన్న విషయంలో కాస్త గందరగోళం ఉండేది. వాటిని ప్రస్తుతం సరళతరం చేశారు. భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ)లో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో ఆ సంఖ్యను 358కి కుదించారు. ఐపీసీలోని 6 నుంచి 52 సెక్షన్ల మధ్య ఉన్న పలు నిర్వచనా లను ఒక సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్లను ఇప్పటికే రద్దు చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. ఇందుకు సంబంధించి చట్టాలను రూపొందించారు. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్నచట్టాలకు పాతరేయడం ఓ మంచి పరిణామంగా చేయాలి. ఇందుకు అనుగుణంగా పోలీసులు, న్యాయస్థానాలను కూడ ఆసన్నద్ధం చేయాలి. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేందుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలన్న ప్రాథమిక లక్ష్యం ఇందులో కనిపిస్తోంది. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలా న్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. బాధితులత ోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చని కొత్త చట్టం పేర్కొంటోంది. ఇదే క్రమంలో కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి.సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పని సరిగా అమలు చేయాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాల్సి ఉంటుంది. మహిళలు, దివ్యాంగులు,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు తాము నివాసం ఉన్న చోటే పోలీస్‌ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజ సేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. ఆర్థిక సంబంధ నేరాల్లో నిందితుల ఆస్తులు, నేరం ద్వారా సంక్రమించిన సొమ్ముతో వారు కొన్న స్థిర, చరాస్తులనూ జప్తు చేసే అధికారం పోలీస్‌లకు ఉంటుంది. సాక్షుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియో సాక్షాలన్నింటినీ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన డిజి లాకర్‌లో భద్ర పరుస్తారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) ద్వారా ఇప్పటికే దేశ వ్యాప్తంగా అన్నిపోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేసినందున , సాక్షాలను ఆన్‌లైన్ ద్వారా పంపుతారు.

# నినాదంగానే మిగిలిపోతున్న అభివృద్ధి !





**హైద్రాబాద్ :** విపక్షంలో ఉన్నప్పుడు కనిపించిన అనేకానేకసమస్యలను... అధికారంలో ఉన్నప్పుడు విస్మరిస్తున్నారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులు తదితర సమస్యలు అధికారంలోకి వచ్చాక వారికి కనిపించడం లేదు. ఇందుకు మోడీ కూడా మినహాయింపు కాదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ అనేక రకాలుగా యూపిఎ ప్రభుత్వాన్ని విమర్శించి, మన్మోమన్ సింగ్‌ను మౌనసింగ్‌గా అభివర్ణించిన మోడీ ఇప్పుడు ప్రధాన సమస్యలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే పదేళ్ల పుణ్యకాలం గడిచిపోయింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుకున్నాం. ఇంకా రైతులు, నిరుద్యోగుల సమస్యలు రెట్టింపు అయ్యాయే తప్ప తగ్గలేదు. మన నాయకులు కూడా నైతికంగా పతనమవుతూ వచ్చారు. అధికారమే పరమావధిగా రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. అధికారం కోసం సమాజాన్ని కులాలు, మతాల పేరిట ముక్కలు చెక్కలు చేశారు. తప్పుడు పనులు చేసే వారు కూడా కులాన్ని రక్షణ కవచంగా వాడుకోవడం మొదలెట్టారు. వజ్రోత్సవాల సందర్భంగా మన పతనాన్ని చూస్తే ఆవేదనే మిగులుతుంది. ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చించడం లేదు. అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించడం లేదు. మోడీ పార్లమెంటులో కనిపించరు. ప్రజల్లోకి రారు. ప్రజలు తమస సమ్యలను ఎక్కడ చెప్పుకోవాలో తెలియడం లేదు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను ఆరా తీయడం లేదు. ఇలాగే పాలన కొనసాగిస్తే మరో 20 ఏళ్లయినా భారత్ బలపడదు. అత్యాచార ఘటనలు, పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పన్నులు వసూళ్లతో ప్రజలను పీల్చి పిప్పి చేయడం తప్ప మరో ధ్యాస బిజెపి పాలకులకు కనిపించడం లేదు. ఈ దశలో భారతదేశం స్వాతంత్ర్యోత్సవాలను పురస్కరించుకుని 78 ఏళ్ళు అవుతున్న సందర్భంగా దేశ విదేశాల్లోనూ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఊరూవాడా మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. ప్రజలు తమ దేశభక్తిని మనసారా చాటారు. ఈ స్ఫూర్తిని ఇంకా ముందుకు తీసుకుని పోవాలని ప్రజలు మాత్రమే సంకల్పం ప్రకటించారు. పాలకులు ఇక తమ రాజకీయాలను పక్కన పెట్టి దేశంకోసం శ్రమించాల్సిన సమయమిది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక, ఆర్థిక న్యాయానికి విలువనిచ్చే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు స్వార్థపర రాజకీయశక్తులతో పోరాడేందుకు సమైక్యంగా కృషి చేయాలి. అప్పుడేపోరాట యోధులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళ గలుగుతాం. ఆధునిక కాలంలో ఒక స్వతంత్ర దేశం సాధించిన పురోగతిని అంచనా వేయడానికి 78 ఏళ్ల సుదీర్ఘ కాలం సరిగ్గా సరిపోతుంది. మనం సంబరంగా జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను పునఃసమీక్షించు కుని ముందుకు సాగాల్సి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా ఇంకా దారిద్ర్యం పోలేదు. పేదలు పేదలుగా ఉంటున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించాం. ఆర్థికంగా కూడా పురోగమించాం. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశ వార్షిక బడ్జెట్ 250 కోట్లు దాటలేదు. ఇందులో దాదాపు 30 కోట్ల ద్రవ్యలోటు ఉంది. ఇప్పుడు దేశ వార్షిక బడ్జెట్ దాదాపు 30 లక్షల కోట్ల వరకు ఉంది. వార్షిక ఆదాయం 170 కోట్ల వరకు మాత్రమే ఉన్నప్పటికీ నాటి పాలకులు ప్రభుత్వరంగ సంస్థలను, సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వాటిని పూర్తి చేశారు. ఇప్పుడు ప్రభుత్వ ఆదాయం ఇబ్బడిముబ్బడి గా పెరిగినప్పటికీ దశాబ్దాల క్రితం ఏర్పాటైన ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుం టున్నాం. ఉపాధి ఉద్యోగ రంగాలను దెబ్బతీస్తున్నాం. దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని చెప్పుకొంటున్న పాలకులే పేదరికం పేరిట ఉచిత పథకాలకు తెర తీస్తున్నారు. మరోవైపు లక్షల కోట్ల కార్పోరేట్ రుణాలను మాఫీ చేస్తున్నాం. ప్పుడు రాష్ట్రాల్లో గానీ, కేంద్రంలో గానీ అధికారంలో ఉన్నవారెవరూ 1947కి ముందు పుట్టినవాళ్లు కారు. ప్రజా జీవితంలో ఉన్నత ప్రమాణాలు అంటే ఎలా ఉంటాయో చెప్పేవారు కూడా లేరు. ఎవరైనా చెప్పడానికి ప్రయత్నించినా ఎగతాళికి గురవుతున్నారు. అత్యంత దుర్భరమైన దారిద్ర్యం నెలకొన్న, వ్యాధులతో కునారిల్లుతున్న, నిరక్షరాస్యులైన ప్రజలతో నిండిన ఒక దేశంలో ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించాలని భారతదేశంలో అధికారంలోకి వచ్చిన కొత్త పాలక వర్గాలు భావించాయి. రెండు శతాబ్దాల పాటు సాగిన వలస పాలనతో దేశం మొత్తంగా కుంగుబాటుకు గురైంది. అభివృద్ధి వెనుకపట్టు పట్టింది. స్వాతంత్ర్యానికి ముందు అర్ధ శతాబ్దంలో వ్యవసాయ జనాభా తలసరి ఆదాయం పూర్తిగా క్షీణించింది. 1950లో రాజ్యాంగాన్ని ఆమోదించడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం స్వతంత్ర భారతదేశం సాధించిన ముఖ్యమైన విజయం. నయా ఉదారవాద విధానాలకు మారడంతో, మూడు దశాబ్దాల క్రితం వరుసగా వచ్చిన ప్రభుత్వాలు సంపన్నులను మరింత సంపన్నులుగా తయారు చేసే అభివృద్ధి పంథాను పెంచి పోషిస్తూ వచ్చాయి. బూర్జువా సంస్థలకు, వారితో కుమ్మక్కైన – అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడి దారులకు అనుకూలంగా లొంగి వుండేటు వంటి విధానాల రూపకల్పన పెరుగుతూ వచ్చింది. మోడీ ప్రభుత్వం కూడా గత ఎనిమిదేళ్ళ కాలంలో నయా ఉదారవాద విధానాలను దూకుడుగా అమలు చేసింది. దీనివల్ల పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారాయి. ప్రజారోగ్య వ్యవస్థ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ ల్లో అభివృద్ధి, విస్తరణకు సంబంధించి వైఫల్యం నెలకొంది. ఇన్నేళ్ల తర్వాత కూడా, ప్రజారోగ్యంపై పెట్టే ఖర్చు జిడిపిలో కేవలం ఒకే ఒక్క శాతంగా వుంది. ప్రపంచంలోనే చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదేనంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా రూపాయి పతనాన్ని అడ్డుకోలేక పోతున్నాం. ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం సఫలీకృతం కాలేదంటూ రాజ్యాంగం తుది ముసాయి దాను ఆమోదించిన సమయంలోనే 1949లో రాజ్యాంగనిర్ణాయక అసెంబ్లీ లో డాక్టర్ అంబేద్కర్ హెచ్చరించారు. బడా కార్పోరేట్ సొమ్ము రాజకీయ వ్యవస్థను కాలుష్యం చేస్తోంది. రాజ్యాంగం లో పొందు పరచబడిన విలువలు అన్నీ కూడా తీవ్ర దిగ్బంధాన్ని ఎదుర్కొం టున్నాయి. మరింత మెరుగైన జీవితం కావాలన్న ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదు. బతకడమే భారంగా మారేలా విధానాలు ఉన్నాయి. మెరుగైన పాలన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు సమైక్యంగా వుండేందుకు ప్రయత్నాలు చేయాలి. అప్పుడే స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళగలుగుతాం. దేశాన్ని వేగంగా ముందుకు తీసుకుని వెళ్లగలం. కార్పోరేట్లకు దోచిపెట్టే దేశ సంపదను అడ్డుకోవాల్సిందే. అప్పుడే ప్రజలకు ఈ దేశ ఆస్తులపై హక్కు లభిస్తుంది. అందరికీ ఆహారం, కూడు, గుడ్డా, నివాసం వంటి లక్ష్యాలను చేరుకోవాలి. ఉద్యోగం లేదా ఉపాధి అన్నది హక్కుగా రావాలి. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బును దుబారా చేయకుండా నిరోధించాలి. పాలకులు తమ జేబులోంచి ఇస్తున్నట్లుగా చేస్తున్న పందేరాలకు అడ్డుకట్ట వేయాలి. అభివృద్ధి పనులకే సొమ్మును వినియోగించాలి. అప్పుడే దేశ మనుగడ సాగిస్తుంది.

# నియంతృత్వంపై తిరుగుబాటు !

**హైద్రాబాద్ :** శ్రీలంక తరవాత బంగ్లాదేశ్..ఈ రెండు దేశాలు ప్రపంచానికి ఓ పాఠం చెప్పాయి. నేతల నియంతృత్వ ధోరణలు..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని తీరును ప్రపంచానికి తెలియచేశాయి. చరిత్ర తిరగేస్తే..నియంతలకు స్థానం లేదని ఎప్పుడూ నిరూపిస్తూనే ఉంది. బంగ్లా ప్రధాని షేక్ హసీనా నియతృత్వ పోకడలు ఆమెనే గద్దె దించాయి. దేశ విముక్తి పోరాటంలో పాల్గొన్న వారికి రిజర్వేషన్ల పేరుతో తన పార్టీ వారికి లబ్ది చేకూర్చే విధంగా చేసిన యత్నాలు బెడిసికొట్టాయి. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను గుర్తించకుండా మొండిగా, నిరంకుశంగా నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల కోటాను తగ్గించినా ప్రజల్లో ఆగ్రహం చల్లారలేదు. దీనికితోడు నేతు విలాసాలకు అలవాటు పడుతున్నా రు. ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. ఇది ప్రజల్లో ఆగ్రహానికి కారణం అవుతోంది. అదే బంగ్లాదేశ్‌లో తిరుగు బాటుకు బీజం వేసింది. గత కొన్ని వారాలుగా బంగ్లాదేశ్‌లో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలను పొరుగుదేశాలు, స్నేహితులు గమనిస్తున్నారు. బంగ్లాదేశ్ ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసన షేక్ హసీనా గతంలో సంక్షోభాలను ఎదుర్కొన్నట్లుగానే ఈ సమస్యను కూడా పరిష్కరించగలరా అని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఎందుకంటే పరిస్థితులు దిగజారుతున్నా పట్టించుకోకుండా ముందుకు వెళ్లారు. అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బతుకుజీవుడా అంటే దేశం విడిచి పెట్టా పారిపోవాల్సి వచ్చింది. గతంలో శ్రీలంక ప్రధాని కూడా ఇలాగే పారిపోయారు. స్వేచ్ఛ, నిష్పక్షపాతమైన, విశ్వసనీ యమైన ఎన్నికల ద్వారా 2009లో షేకహేసీనా అధికారం చేపట్టారు. అయితే ఆ తర్వాత 2014, 2018 మరియు 2024లో ఎన్నికలు వివాదాస్పద మైనప్పటికీ.. అధికారాన్ని చేపట్టారు. తన తండ్రి షేక్ ముజ్బీర్ రహమాన్ ప్రతిష్టను అడ్డం పెట్టుకుని ఆమె రాజ్యమేలారు. అయితే దేశంలో అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోయాయి. 15 ఏళ్ల సుదీర్ఘపాలనను ముగిస్తూ సోమవారం ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఉద్యోగాల్లో కోటాను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ప్రారంభమైన విద్యార్థుల నిరసనలు వేగంగా దేశవ్యాప్త ఆందోళనలుగా మారాయి. స్వదేశంలో విదేశాలలో షేక్ హసీనా సాధించిన ఆర్థికాభి వృద్ధిని కప్పిపుచ్చుతూ, ఆమె నిరంకుశత్వం, అవినీతి, బంధుప్రీతిపై అంసతృప్తిని బహిర్గతం చేశాయి. ఓవైపు దేశంలో ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను హరించివేస్తూ, మరోవైపు ఆర్థిక పురోగతి సాధించినంత మాత్రాన ఆ నేత ప్రజాదరణను పొందలేరని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వేషన్ల కోటాను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనలు, వివాదాస్పద రాజకీయ పరిణామాలుగా మారాయి. అయితే ఈ నిరసనలను అణచివేసేందుకు ఆమె సైన్యాన్ని రంగంలోకి దింపారు. దీనిపై ప్రజాగ్రహం పెల్లుబికింది. కర్ఫ్యూ, షూట్ ఎట్ సైట్ ఆదేశాలు, ఇంటర్నెట్‌పై నిషేధం ఉద్యమాలను మరింత ఉధృతం చేశాయి. ప్రదర్శనకారులను 'రజాకార్లు' అని హసీనా పేర్కొనడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ ఉద్యమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, సామాజిక సంస్థలు సహా సమాజం లోని విభిన్న వర్గాలు మద్దతు ప్ర కటించాయి. తమ డిమాండ్లు నెరవేరేంతవరకు ప్రధానితో చర్చలకు విద్యార్థులు నిరాకరించారు. ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను తుంగలో తొక్కి కేవలం ఆర్థికాభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యత నిచ్చే నేతలకు షేక్ హసీనా పతనం ఉదాహరణగా నిలిచింది. ఆమె తండ్రి జైలు శిక్ష అనుభవించినప్పటికీ దేశం విడిచి పారిపోలేదు. హసీనా నిష్క్రమణ బంగ్లాదేశ్ రాజకీయాల్లో గణనీయమైన మార్పును సూచిస్తుంది. హసీనా తన పదవికాలంలో లిఖించదగిన ఆర్థికాభివృద్ధి ని సాధించారు. ప్రపంచం లోనే అత్యంత పేదరిక దేశంగా ఉన్న బంగ్లాదేశ్ ..ఆమె హయాంలో ఆ ప్రాంతంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థ గా రూపాంతరం చెందింది. పొరుగునే ఉన్న భారతదేశాన్ని కూడా అధిగమిం చింది. దశాబ్ద కాలంలో దేశ తలసరి ఆదాయం మూడింతలైంది. గడిచిన 20 ఏళ్లలో దేశంలో 25 మిలియన్లకు పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. హసీనా ప్రభుత్వం దేశీయ నిధులు, రుణాలు అభివృద్ధి నిధుల సాయంతో గంగానదిపై 2.9 బిలియన్ డాలర్ల పద్మ వంతెనవంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను చేపట్టారు. అయితే ఈ ఆర్థికాభివృద్ధి గణనీమైన ఖర్చుతో కూడుకుంది. దీంతో 2014, 2018 మరియు 2024లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు తక్కువ ఓటింగ్, హింస, ప్రతిపక్ష పార్టీల బహిష్కరణల మధ్య జరిగాయి. భయం,అణచివేత వాతావరణాన్ని సృష్టించి, నియంత్రణను కొనసాగించడానికి హసీనా ప్రభుత్వం పూర్తి సైన్యాన్ని వినియోగించింది. 2018లో అమలు చేసిన డిజిటల్ భద్రతా చట్టం విమర్శకుల గొంతుకను అణిచివేసేందుకు, ముఖ్యంగా ఆన్‌లైన్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడానికి ప్రభుత్వానికి, అధికార పార్టీ కార్యకర్తలకు



శక్తివంతమైన ఆయుధంగా మారింది. పత్రికా స్వేచ్ఛ దెబ్బతినింది. హసీనా తన అధికార స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో పౌర హక్కులు, క్రమపద్ధతిలో అణచివేసారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ప్రజలమధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. బ్యాంకు మోసాలు పెరిగాయి. రుణ ఎగవేతదారుల జాబితా పెరిగింది. సిఎల్‌సి పవర్, వెస్టర్న్ మెరైన్ షిప్‌యార్డ్ రెమెక్స్ ఫుట్‌వేర్ వంటి కంపెనీలు దీవాలతీసిన జాబితాలో అగ్రస్థానంలో నిలిచాయి. 965 కోట్ల నుండి 1,649 కోట్ల బంగ్లాదేశ్ టాకాల వరకు మొండి బకాయిలు పెరిగాయి. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, ప్రబలమైన అవినీతి, మొత్తం ఆర్థిక పురోగతి ఉన్నప్పటికీ ప్రజల్లో అసంతృప్తికి ఆజ్యం పోసింది. నియంతలకు ఇది గుణపాఠం కావాలి. ఒంటెద్దు పోకడలతో తీసుకునే నిర్ణయాలు ఎప్పటికైనా ప్రజల్లో తిరుగుబాటుకు కారణమవుతాయి. ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాదని తీసుకునే నిర్ణయాలు నిలబడవనడానికి బంగ్లాదేశం ప్రత్యక్ష ఉదాహరణ.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు !

**హైద్రాబాద్ :** విగ్రహాల సంగతి ఎలా ఉన్నా..నేతలకు నిగ్రహం ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అంతా అనుకుంటారు. కానీ అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో తప్పులు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుషపదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఎపి సిఎంగా ఉన్న జగన్, ఆయన అనుచరులు కూడా బూతులు మాట్లాడారు. తాము పదవుల్లో ఉన్నామన్న జ్ఞానం లేకుండా మాట్లాడారు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల గొడవ నడుస్తోంది. గతంలో కూడా ఇలాంటిదే నడిచింది. పాలకులకు విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యలపైన లేదు. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విగ్రహాల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారం ఇప్పుడు దుమారానికి కారణమయ్యింది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలను కున్నామని బిఆర్‌ఎస్ వాదిస్తోంది. కానీ అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. నిజానికి తెలంగాణ కోసం పోరాడిన, అమరులైన వారు ఎందరో ఉన్నారు. వారెవ్వరూ విగ్రహాలు పెట్టించుకునేంత స్థాయికి రాలేదు. ఎందుకంటే నేతలు వారి త్యాగాలను గుర్తించిన సందర్భాలు లేవు. కనీసం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని కూడా గుర్తించలేదు. ఇదే సందర్భంలో ఇప్పుడు రాజీవ్ విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వామి భక్తి చాటుకోవాల్సిన అవసరం కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటుంది. విగ్రహాలు పెట్టడం లేదా పథకాలకు పేర్లు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పెద్దలను ఎప్పుడూ కొలిచే పద్దతి ఒకటి ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి పనులు చేస్తుండాలి. లేకపోతే అధిష్ఠానం కోపానికి గురికాక తప్పదు. కాంగ్రెస్‌లో నెహ్రూ వారసులను స్మరిస్తూ పోవాలి. రేవంత్ రెడ్డి కూడా ఇలా చేయాల్సిందే. చేయకుండా ఉండలేరు కూడా. అందుకే తెరపైకి రాజీవ్ విగ్రహం వచ్చి చేరింది. గతంలో వైఎస్ కూడా ఇలాగే చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఎపిలో రాజధానిగా ఉన్న హైదరాద్ నెక్లెస్ రోడ్డును అందంగా తీర్చి దిద్దారు. పార్కులు కట్టారు. ఇలా ప్రసాద్ ఐ మాక్స్ పక్కన చక్కని సర్కిల్ ఏర్పాటు చేసి, పూలవనంగా తీర్చి దిద్దారు. వైఎస్ సిఎం అయ్యాక అక్కడ ఇందిరాగాంధీ విగ్రహం పెట్టారు. ఇప్పుడు అక్కడ ఆ విగ్రహం ఉంది. విమానాశ్రయానికి రాజీవ్ పేరు పెట్టారు. క్రికెట్ స్టేడియానికి కూడా రాజీవ్ పేరు పెట్టారు. ఇలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే స్వామిభక్తి చాటుకునేందుకు ఇలాంటి పనులన్నీ చేస్తూ పోవాలి. ఈ క్రమంలోనే ఇప్పుడు రేవంత్ వంతు వచ్చింది. అందుకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం పెట్టాలని తనవంతుగా భక్తిని చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నిర్ణయాన్ని సహజంగానే బిఆర్‌ఎస్ వ్యతిరేకించింది. తాము మళ్లీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని తొలగిస్తామని, రాజీవ్ పేరు ఉన్న విమానాశ్రయానికి లోకల్ లీడర్ల పేరు పెడతామని కెటిఆర్ ఘాటుగానే హెచ్చరించారు. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధమేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రాజీవ్ జయంతి సభ వేడుకగా ఘాటు విమర్శలు చేశారు. రాజీవ్ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అధికారం పోయినా బిఆర్‌ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని కూడా మండిపడ్డారు. పనిలోపనిగా సచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని కూడా బిఆర్‌ఎస్‌ను ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు రాజీవ్ విగ్రహాన్ని పెడితే ప్రశ్నించే నైతిక హక్కు లేదని అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని కూడా స్పష్టం చేశారు. రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం అంటూ..కొంచెం పరుష పదజాలంతోనే విమర్శలు చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్‌ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నా మని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అనికూడా సమర్థించుకున్నారు. అలాగే రాజీవ్ దేశానికి చేసిన సేవల గురించి కూడా ప్రస్తావించారు. చివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు కూడా చేశారు. ఇదే సందర్భంలో పలు విమర్శలు కూడా చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి భాష వాడితే తప్పులేదు. కానీ ఇప్పుడు ఇలాంటి భాష అవసరం లేదు. అలాగే రాజీవ్ విగ్రహం కూడా అవసరం లేదు. సచివాలయం ముందు ఇంకెవరిదైనా... లేకపోతే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి విగ్రహం పెట్టివుంటే హుందాగా ఉండేది. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగగా ఉండేది. రాజీవ్‌కు ఇప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన గౌరవం ఏమీ లేదు. ఆయనకు దక్కాల్సిన గౌరవం దక్కింది. అదే సందర్భంలో సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డి నిగ్రహంతో ఉండాలి. పరుషంగా మాట్లాడడం వల్ల సిఎం హుందాతనాన్ని కోల్పోతారు. ఇదికూడా గమనించాల్సి ఉంది.

# పాలకుల తీరుపై చైతన్యం కావాలి !

ఒక్కసారి అధికారం చేపడితే మరోమారు దానిని కాపాడుకుని ఓట్లు పొందదమెలా అన్న సూత్రం..అన్నీ రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయి. ఇందుకు బిజెపి భిన్నంగా ఏమీ లేదు. ప్రాంతీయ పార్టీల తీరులోనే బిజెపి కూడా ఆలోచిస్తోంది. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి మరోమారు కేంద్రంలో పగ్గాలు దక్కించుకోవాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఎన్‌డిఎలో కొత్త మిత్రులను చేర్చుకోవాలని ఉబలాట పడుతోంది. అలాగే పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమితో గద్దెనెక్కాలని చూస్తోంది సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నా ..కలసివచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతోంది. కూటమిలోని ప్రాంతీయ పార్టీల డిమాండ్లకు తలొగ్గి పనిచేస్తోంది. ఇకపోతే గత ఐదేళ్లుగా ఎపిలో చేతికి ఎముకే లేదన్న చందంగా ఖజానాను ఊడ్చిపెట్టిన జగన్ ఇప్పుడు మరోమారు అధికారం కోసం ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. నిజానికి రాష్ట్రం అభివృద్ధి జరిగివుంటే ప్రజలు అడక్కుండానే ఓట్లేస్తారు. కేవలం డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా జగన్ పాలన సాగింది. దీంతో ఎపి కూడా అప్పులకుప్పగా మారింది. తెలంగాణలె నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ఊదరగొట్టి ప్రజలను వంచించిన కెసిఆర్‌ను, ఆయన పార్టీని ప్రజలు మొన్నటి ఎన్నికల్లో దించేసారు. ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో నాలుగైదు సీట్లు సంపాదిస్తే తప్ప ప్రజలు ఆదరించరు. నాయకులు కలసి ఉండరు. అందుకే కెసిఆర్ ఊతకర్ర పట్టుకుని అడుగులు వేస్తున్నారు. రాజకీయ నాయకుల సరికొత్త రాజకీయాల కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. రాజకీయనేతలు..వారి సమస్యలు ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాజకీయాల్లో కక్షసాధింపు వ్యవహారాలు మిన్నంటాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయినా.. ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అయినా కక్షసాధింపు రాజకీయాలు సాగుతున్నాయి. తమ ఆలోచనలకు అనుగుణంగా సాగడం..ప్రజల గురించి పట్టించుకోక పోవడం.. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. ఎపిలో అయితే దాడులు, కేసులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా వివేకానంద కేసులతో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి తండ్రిపై దాడి జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. నేతల్లో నిజాయితీ లోపించిందన్నది నూటికినూరుపాళ్లు నిజం. నిజానికి అవినీతి కావచ్చు, అక్రమాలు కావచ్చు... అందరినీ ఒకే గాటన కట్టే పాలన రావాలి. రాజకీయ లబ్ది కోసం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరని గుర్తించాలి. బెయిల్‌పై ఉన్న జగన్ సిఎం గద్దెనెక్కినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. ఇలా అనేకానేక కేసులను పక్కన పెట్టారు. బ్యాంకులను దోచుకున్న వారు ఎందరో దర్జాగా తిరుగుతున్నారు. అందుకే తమైదన రీతిలో పాలనలో రాటుదేలిన పాలకులు ప్రజా ఉద్యమాలకు పెద్దగా జంకడం లేదు. వాటిని కఠినంగా అణచివేసే విధానాలు బాగా వంటబట్టించుకున్నారు. తమ విధానాలతో కార్పోరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చే లక్ష్యంతో పాలనా వ్యవహారాలను నడుపుతున్నారు. రాష్ట్రాల్లో కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారు. వారికి పనులు అప్పగిం చడం..అందులో లాభాలు పొందడం అలవాటు చేసుకున్నారు. కాళేశ్వరం అవినీతిలో ఇదే జరిగింది. కార్పోరేట్ సంస్థలు విదులుస్తున్న డబ్బులతో అధికారంలోకి రావడ.. వారి కోసం ప్రభుత్వ పరంగా చేయాల్సని పనులు చక్కబెట్టడం రివాజు గా మారింది. ప్రాంతీయ పార్టీలైనా, దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్నానని బీరాలు పలికే బిజెపి అయినా.. కార్పోరేట్లకు దాసోహం అంటోంది. ఎన్నికలకు ముందు ప్రజలను మచ్చిక చేసుకోవడం.. డబ్బులు పంచడం...అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచే పనులు చేయడం దేశంలో అలవాటుగా మారింది. దీనికి ఘనమైన ప్రజాస్వామ్య ముసుగు వేస్తున్నారు. అమరావతి రాజధానిని కొనసాగించాలని రైతులు ఉద్యమిస్తున్నా సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు భర్తీ చేయండనో లేదా ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణలో చేస్తున్న ఆందోళనలను గులాబీ బాస్ కెసిఆర్ ఖాతరు చేయలేదు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వం ఉన్నా.. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది ఓ విధానంగా మారింది. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా..తమకు అనుకూల మైన విధానాలను అవలంబిస్తూ ప్రజా సంక్షేమం అన్న ముసుగు కప్పి అధికారం చెలాయిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అయినా,జాతీయ పార్టీలు అయినా, కమ్యూనిస్టులు అయినా భారతగడ్డపై ప్రజల కోసం పాటుపడే పార్టీలులేవని తేలిపోయింది. మనపాలకులు బ్రిటిషర్ల కన్నా దారుణమైన అణచివేత విధానాలను అలవర్చుకున్నారు. వారి కన్నా కొంచెం కనికరముండేదేమో.. అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధి నేటి పాలకులకు లేకపోవడం విచారకరం. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కేందప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలనే సంకల్పం వైసీపీ ప్రభుత్వానికి ఏ కోశాన కూడా లేదు. విశాఖ రైల్వేజోన్ గాలికి పోయింది. ప్రత్యేక హోదా ఊసే లేదు. అయినా ప్రజలకు ఆ స్పృహ కూడా లేదు. ఉన్నా పోరాడే శక్తి లేదు. పోరాడినా పోయేవి ప్రాణాలే తప్ప మరోటి కాదని పాలకులు తేల్చేశారు. ఆందోళనలను పట్టించుకోవడం లేదు. అందుకు అమరావతి, రైతు ఉద్యమం నిదర్శనంగా చూడాలి. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది తెలంగాణలో కెసిఆర్ రాకతో మొదలయ్యిందనే చెప్పాలి. ప్రజాందోళనలు పట్టించుకోకపోవడం, ఖాతరు చేయకపోవడం అన్నది అలవాటుగా చేసుకున్నారు. ఎన్నికలప్పుడు ప్రజలు గొర్రెల్లాగా ఓట్లు వేస్తారని కూడా ప్రగాఢమైన నమ్మకం తో ఉన్నారు. ప్రజల ఆందోళనలతో ప్రభుత్వాలను నిలదీ యడం సాధ్యం కాదని కూడా ప్రజలు గుర్తించా లి. ఓటు వేసే సమయంలో పడ్డ కక్కుర్తి కారణంగా ప్రజలు మోసపోతున్నామని గుర్తించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. నిజాయితీ కలిగిన నేతలను గుర్తించాలి. అందుకు ఓటర్లు ముందుగా చైతన్యం కావాలి.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

**దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి**

**మేధావులు,రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి**

**న్యూఢిల్లీ :** ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ డమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్ధీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.

# తిరుమలలో విఐపిలకే ప్రాధాన్యం

**సామాన్యులకు దక్కని దర్శనభాగ్యం**

**తిరుమల :** తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. కంపార్ట్‌మెంట్లో నిండి బయటకు క్యూలు కడుతున్నారు. ఏటా ఇదే తంతు సాగుతోంది. విఐపిలు పదేపదే రావడంతో వారికోసం దర్శనాలను నిలిపివేస్తున్నారు. వారి రాకను నియంత్రిస్తామన్న హామీ నెరవేరడం లేదు.తిరుమల శ్రీవారిని సామాన్యులు మాత్రమే దర్శించుకునేలా ఆంక్షలు విధించాలని భక్తులుకోరుతున్నారు. రద్దీ ఉన్న సమయాల్లోనూ విఐపిలు రావడం వల్ల తీవ్రిబ్బందులు కలుగుతున్నాయని, సామాన్యులకు దర్శనం కలగడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. భక్తులు తమ ఆపదల మొక్కులు తీర్చుకోవడానికి వస్తారని అలాంటి సమయంలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. అయినా దేవుడికి భక్తుడికి మధ్య అధికారుల పెత్తనం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తిరుమలలో ముందు భక్తులకు సత్వర దర్శనం కలిగేలా విఐపిలను నియంత్రించాలని అన్నారు. ఆ నిబంధనేదో ముందు ప్రజాప్రతినిధులకు విధించాలని అంటున్నారు. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం. కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారు. ప్రశాంతతకు మారుపేరు తిరుమల.. అయితే పెత్తనం చెలాయించాలను కోవడం సరికాదు. ఇకపోతే ఇటీవల ఇక్కడ అన్యమత ప్రచారాలు, మద్యం, మాంసం తదితర విషయాల్లో కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

**న్యూఢిల్లీ :** సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

# చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !



**న్యూఢిల్లీ :** అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహతంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శతృవులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ర్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# ఖరీఫ్ సాగు సమస్యలు తీరేనా



హైద్రాబాద్ : 'వానాకాలం పంటల సాగుకు సన్నద్ధం కావాలని... అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే కంపెనీలు, నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని...' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వ్యవసాయశాఖ అధికార్లతో ఇటీవలే సచివాలయంలో జరిపిన సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ...ఇప్పటికే అన్ని జిల్లాలకు సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని... ఈ సీజన్‌లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్‌లో ఉన్నాయని, సీఎంకు అధికారులు వివరించారు. కానీ, ఆచరణలో ప్రతి సంవత్సరం జరుగుతున్నది మరో విధంగా ఉంటున్నది. ఈ సంవత్సరం కూడా దానికి భిన్నంగా ఉండబోదని భావించాల్సి వస్తున్నది. మొత్తం విత్తన అవసరాల్లో ప్రభుత్వ విత్తన సరఫరా 20శాతం మాత్రమే. అలాగే ఎరువుల కొరత కూడా ఉంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని సాధారణం కంటే ముందే తాకాయి. తెలంగాణలో కూడా రుతుపవనాలు వ్యాపించాయి. ఫలితంగా రాష్ట్రంలో తొలకరి జల్లులు పడుతున్నాయి. దీంతో రైతాంగానికి ఆశ కలుగుతోంది. గత ఏడాది అకాల వర్షాలు, నాసిరకం, కల్తీ విత్తనాలు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవటం వంటి సమస్యలన్నీ రైతులను నష్టపరిచాయి. దీంతో రైతు ఆత్మహత్యలు కొనసాగాయి. ఇది బాధాకరమైన విషయం. అయినా సాగునే నమ్ముకొన్న రైతాంగం బాధల్ని దిగమింగుకొని మళ్ళీ ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు సిద్ధపడ్డారు. 'తమది రైతు ప్రభుత్వమ'ని చెప్పుకొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు అన్ని విధాలా తోడ్పడాలి. రాష్ట్రంలో ఈ సంవత్సరం కోటి 34 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు ఖరీఫ్‌లో సాగు కానున్నాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో వరి 66.80 లక్షల ఎకరాల్లో, పత్తి 50 లక్షల ఎకరాల్లో... అలాగే మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, సోయాబీన్, మినుములు, కంది, ఇతర ఉద్యానవన పంటలు వేయనున్నారు. ఇందుకు వరి విత్తనాలు 16.70 లక్షల క్వింటాళు, 90 లక్షల పత్తి ప్యాకెట్లు, క్వింటాళ్ల కొద్దీ సోయాచిక్కుడు విత్తనాలు అవసరం అవుతాయి. అయితే విత్తనాలు అందుబాటులో ఉంచామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా, విత్తనాల లోటును ఆసరా చేసుకొన్న వ్యాపారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ప్రభుత్వం కఠిన చర్యల పేరుతో విత్తన కంపెనీలపై కాకుండా, అమ్మేవారిలో కొందరిపై చర్యలు చేపట్టి, చేతులు దులుపుకుంటున్నది. ఇది నకిలీ విత్తన సమస్యకు పరిష్కారం కాదు. ఈ సందర్భంగా జన్యు శాస్త్రవేత్త సుమన్ సహాయ్ చెప్పిన మాటలు గమనార్హం. "విత్తనాలపై ప్రైవేట్, కార్పొరేట్ బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యం భారత్‌లో వ్యవసాయ రంగానికి పెనుముప్పుగా మారింది. అన్నదాతలకు నష్టాలను మిగల్చటంతో పాటు నేల సాంద్రత దెబ్బతినటంతో సహా అనేక దుష్పరిణామాలకు కారణమవుతోంది. హరిత విప్లవ సమయంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో విత్తనాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేశారు. మొదట్లో అవి విత్తనాలను ఉత్పత్తి చేయించి రైతులకు పంపిణీ చేయించేవి. క్రమేపీ వాటిని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు కార్పొరేట్, బహుళజాతి సంస్థల రాజ్యం నడుస్తోంది." "సాగు విస్తీర్ణం లక్ష్యాలను ప్రైవేట్ రంగం తమకు అనుకూలంగా మార్చుకొంటోంది. రైతులను మోసం చేస్తోంది. కొనుగోలు చేసే రైతులకు రశీదులు ఇవ్వడం లేదు. విత్తన నాణ్యతను ముందుగా గుర్తించే వ్యవస్థ లేదు. పంటలు వేసి నష్టపోయిన తరువాతే లోపాలు బయటపడుతున్నాయి. మోసపూరిత సంస్థలపై చర్యల్లేవు. రైతులకు నష్టపరిహారం కూడా ఇచ్చే పరిస్థితి లేదు." ఈ పరిస్థితులన్నీ మారాలి. వాస్తవానికి ఖరీఫ్ సాగుకు విత్తనాలు, ఎరువులతో పాటు, రుణాలు, వ్యవసాయ పరికరాలు, పురుగు మందులూ అవసరమే. అవి కౌలు రైతులతో సహా పేద, మధ్యతరగతి రైతాంగానికి సగం సబ్సిడీతో సకాలంలో ప్రభుత్వమే అందించాలి. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సరఫరా చేయాలి. అన్ని పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర చట్టబద్ధంగా కల్పించి అమలు చేయాలి. ఇందుకు కేంద్ర, రాష్ట్ర పాలకులు తగిన ప్రణాళికలు రూపొందించి కృషి చేయాలి. అప్పుడే ఖరీఫ్ సాగుతో సంతృప్తికరమైన ఫలితాలు వస్తాయి.

# యుద్ధలాభం ఆయుధ వ్యాపారులకే



పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న 'మీసాల' మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది. ఇక్కడే మరొక బాధాకర పరిణామం%-%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని, చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మోదీ పాకిస్థాన్ పీచమణిచారన్న అభిప్రాయాన్నీ బలంగా నాటుతున్నారు. పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీదకు తెచ్చామని ఆయన కూడా ప్రకటించారు. ఈ అవకాశం, ఈ స్వేచ్ఛ తమకు ఇచ్చినందుకు భారత దళాలు ప్రధాని మోదీకి మొక్కుతున్నాయి అనేవారూ బయలుదేరారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇంతవరకూ జరిగిన నాలుగు యుద్ధాల్లో అసంఖ్యాకంగా సైనికులు మరణించారు. ఆయుధాలకోసం రెండు దేశాలు విశేషంగా డబ్బు తగలబెట్టాయి. భారత ఉపఖండంలో రాజకీయం ఇప్పటికీ మతోన్మాదం ప్రాతిపదికనే కొనసాగుతున్న మాట కాదనలేని సత్యం. కశ్మీర్ పరిణామాలకూ అదే ఇంధనమవుతున్నది. హిందూత్వ రాజకీయాల మత కోణం దేశ ప్రజల మధ్య సృష్టిస్తున్న విభజన గురించి వివరించనక్కరలేదు. మతపరంగానో, సరిహద్దు వివాదం పరంగానో యుద్ధం తలెత్తితే అవతలి దేశాన్ని చీల్చి చెండాడాలని, దాన్ని నామరూపాలు లేకుండా చేసేయాలని పళ్ళు పటపటా కొరకడాన్ని అటూ ఇటూ గల ప్రజలకు అలవాటు చేశారు. భారత సైనిక దళాల మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నరవానే యుద్ధాన్ని గురించి కొద్ది రోజుల క్రితమే మంచి మాటలు చెప్పారు. యుద్ధాలు బాలీవుడ్ సినిమాలు కావన్నారు, యుద్ధాల్లో ఎంతమంది చనిపోతారో, మరెంతమంది వికలాంగులై జీవితాంతం ఎడతెగని వ్యథను అనుభవిస్తారో గుర్తు చేశారు. కురుక్షేత్రం లాంటి యుద్ధ గాథలు సినిమాల్లో, నాటకాల్లో చూడ్డానికే బాగుంటాయి. ఒకరినొకరు నరుక్కోడం, శత్రువు రొమ్ము చీల్చి రుధిరమ్ము తాగడం వాస్తవంలో ఎంతమాత్రం కోరదగినవి కావు. ఇప్పుడు సరిహద్దుల రక్షణలో కన్నార్పకుండా కాపలా కాస్తున్నవారిలో, యుద్ధాల్లో ప్రాణాలు విడుస్తున్నవారిలో అత్యధికులు పేద బహుజనులే. ఉపాధి కరువై పొట్ట కూటి కోసం సైన్యంలో చేరుతున్నవారే ఎక్కువమంది. పహల్గాం ఉగ్ర దాడి బహు హేయమైనది. ఈ ఉన్మాదులు భారత, పాకిస్థాన్‌లు చేరువ కాకుండా అన్ని తంత్రాలను ప్రయోగిస్తున్నారు. రెండు దేశాల మధ్య మతపరమైన దూరాన్ని పెంచి దాన్ని అధిగమించడానికి వీలు లేని స్థాయికి తీసుకువెడుతున్నారు. భారత వ్యతిరేక ఉగ్రశక్తులకు పాకిస్థాన్ సైన్యం అండదండలు లభిస్తున్నాయి. అది పాక్ ప్రేరిత ఉగ్రవాదమే. అయితే ఈ విషయాన్ని మనం నమ్ముతున్నంతగా మిగతా ప్రపంచం నమ్మడం లేదు. మిగతా దేశాలు భారత్, పాకిస్థాన్లను ఒకేలా చూస్తున్నాయి. ఈ విషయాన్ని భారత పాలకులు తెలుసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌ను భారత్ గట్టి దెబ్బే తీసింది. అంతటితో ఆగకుండా పాకిస్థాన్ నిజస్వరూపాన్ని తెలియజేయడానికి దేశ దేశాలకు పార్లమెంటు సభ్యుల బృందాలను పంపించడం బాగుంది. అయితే అది కూడా రాజకీయ విభేదాలకు దారి తీయడం బాధాకరం. పాకిస్థాన్‌పై బలంగా విరుచుకుపడ్డాం గాని పహల్గాం దాడి ముష్కరులను కనుక్కోడంలో జాప్యం జరుగుతున్నది. వారెవరో స్పష్టంగా తెలిస్తే బాగుంటుంది. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలని భావిస్తున్న దేశాల ప్రజలు యుద్ధోన్మాదంతో వూగిపోడం సరైనది కానే కాదు. ఇది రక్షణ ఖర్చును ఆకాశానికి చేర్చి ప్రజలను కనీస విద్య, వైద్యం కూడా దొరకని దారిద్ర్యంలో కూరుకుపోయేలా చేస్తుంది. వాస్తవానికి టెర్రరిజం సమస్య చాలా లోతైనది. ప్రపంచ పాలకులు ముఖ్యంగా అమెరికా ఇజ్రాయెల్ వంటి దేశాలు చిత్తశుద్ధితో ఆలోచిస్తే వాటి అసలైన మూలాలు కనిపిస్తాయి. భారత పాకిస్థాన్‌లకూ ఇదే వర్తిస్తుంది. టెర్రరిజం గాని, వామపక్ష ఉగ్రవాదం గాని ఊరకే ఆకాశం నుంచి ఊడిపడేవి కావు. మెజారిటీ, మైనారిటీలు హాయిగా శాంతియుత సహజీవనం చేస్తున్న చోట సెక్యులరిజం వర్ధిల్లుతున్న దేశంలో మతపరమైన మెజారిటీని మైనారిటీల మీదికి రెచ్చగొట్టడం ప్రజాస్వామ్యమనిపించుకోదు. పాక్‌కు జీలం నది నీటిని ఆపడం గాని, ఘర్షణలకు కారణమయ్యారని భావించి వారి ఇళ్లు కూల్చి తల మీద కప్పు లేకుండా చేయడం గాని మానవీయమైన పనులు కావు. కక్ష కక్షనే ఇస్తుంది. ఉగ్రవాదానికి అది కూడా దారి తీస్తుంది. మన దేశంలో అధిక సంఖ్యాకుల మతస్వామ్యం వంటిదే రాజ్యమేలుతున్నది. వక్ఫ్ బిల్లులో మోదీ ప్రభుత్వం తేదలిచిన మార్పులను సెక్యులర్ రాజ్యాంగ రక్షకురాలైన సుప్రీంకోర్టు తీవ్రంగా ప్రశ్నించడమే ఇందుకు నిదర్శనం. ఉగ్రవాదం క్రూరమృగం కంటే ప్రమాదకరమైనది. దాని నిజమైన మూలాలు తెలుసుకొని వాటిని నిర్మూలించినంతవరకూ పేట్రేగుతూనే ఉంటుంది.


## ప్రభుత్వోద్యోగులు జవాబుదారీగా ఉండాలి



పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాలు నిర్వీర్యం చేయకుండా నిరోధించడానికి ఆటంకం కలిగిస్తున్న 'సదుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టం, నేర విచారణ చట్టం తదితర చట్టాలలో ఉన్న నిబంధనలను రద్దు చేయాల్సిన అవసరం ఉంది.పాత-కొత్త భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం నిత్యం బాధితులు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వీరు ఆ అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన సమస్యల కోసం కొద్ది సంఖ్యలో ప్రజలు వీరి వద్దకు రావాలి. దానికి విరుద్ధంగా చిన్న సమస్యల నుంచి పరువు-మర్యాదలు, జీవన్మరణ సమస్యల దాకా వీరి వద్దకు వచ్చి మొరపెట్టుకుం టున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి చిన్న పనికీ రాజకీయ జోక్యం, పని భారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితో ప్రభుత్వ సేవకుల పరువుప్రతిష్ఠలు దిగజారుతు న్నాయి. పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమ సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగులు ప్రజల్ని వేధిస్తున్నారు. పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనలు వారికి కవచాలుగా ఉన్నాయి. ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలు ఉంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులు పెట్టే బాపతు సామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్లకు అందుబాటులో ఉంటాయి. కాబట్టి నిరూపించుకుని, బయటపడడం సులువు. ప్రభుత్వోద్యోగి అధికార దుర్వినియోగాన్ని లేదా చట్టం నిర్వీర్యం చేయడాన్ని నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి చాలా కష్టమైన పని. అందువల్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారం చేయడంతో పాటు అసలు తమ వద్దకు సమస్య వచ్చేదాకా పరిష్కారం చేయకపోవడానికి కారణాలు ఏమిటో అధికారుల నుంచి సంజాయిషీ కోరాలి. అందులో నిర్లక్ష్యం లేదా కారణాలు సరిగా లేకపోతే వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమిస్తే, భవిష్యత్తులో ఈ తప్పిదాలు పునరావృతం కావు.

## పాకిస్థాన్‌ను ముంచిన మతమౌఢ్యం

మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెనుకబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమవుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది. తొలి నుంచీ అనుసరించిన మత ప్రేరిత విధానాల వల్ల పాకిస్థాన్ అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. ఇటీవల ఖతర్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన పాకిస్థాన్ ప్రధాని షహెబాజ్ షరీఫ్ 'తాము 75 ఏళ్ళుగా బిక్షాటన చేస్తున్నట్లు' వాపోయారు! 1947లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పుడు పాకిస్థాన్‌కు వ్యవసాయమే ప్రధాన ఆదాయవనరు. పాకిస్థాన్ భౌగోళికంగా భారత్ కంటే చిన్న దేశమే అయినప్పటికీ సమృద్ధ జలవనరులు, సారవంతమైన సాగు భూములకు నెలవైన పంజాబ్ కారణాన పాక్ ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉండేవి. అవిభక్త భారత్ విభజన నాటికి ఉన్న 921 ప్రధాన పరిశ్రమలలో కేవలం 34 మాత్రమే పాక్‌కు దక్కాయి. అవి కూడా ప్రధానంగా బెంగాల్‌లోని జనపనార పరిశ్రమలు మాత్రమే. 1950లో పాకిస్థాన్ తలసరి ఆదాయం 1268 డాలర్లు. ఇది అప్పట్లో భారత్ తలసరి ఆదాయం కంటే దాదాపు రెండు రెట్లు అధికం. అయితే కశ్మీర్‌ను స్వాయత్తం చేసుకోవడమే పాక్ జాతీయ రాజకీయాల ప్రధాన లక్ష్యమయింది. ఆ లక్ష్య సాధనకై భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధాలకు తెగబడింది. ఈ యుద్ధాలు, రాజకీయాల వల్ల పౌర, సైనిక పాలకులు పలు విధాల ప్రయోజనాలు పొందారు. అయితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దేశాన్ని అత్యధిక కాలం ఏలిన సైనికాధికారులు ఇస్లామిక్ భావజాలంతో కశ్మీర్‌ను బూచిగా చూపి పంజాబీలు, సింధీలు, బలూచీలు, పఠాన్లు, మహాజీర్లుగా విడిపోయిన దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టారు. అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు. సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్గానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్గాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జిహాద్ నుంచి అమెరికా వైదొలిగినా ఆ భావజాలం మాత్రం అదే విధంగా పాక్ రాజకీయాలు, సమాజంలోనూ దృఢంగా ఉండిపోయింది.



# మోహన్‌లాల్‌తో నటించాలని ఉంది




'మోహన్‌లాల్‌తో ప్రియదర్శిన్ తీసిన 'చిత్రం' సినిమాని తెలుగులో 'అల్లుడుగారు'గా రీమేక్ చేసి, జీరో నుంచి స్టార్ హీరోగా మారాను. అప్పట్నుంచి నాకూ, మోహన్‌లాల్‌కూ బంధం ఏర్పడింది. మోహన్‌లాల్ అప్పుడెలా ఉన్నారో, మానసికంగా శారీరకంగా ఇప్పుడూ అలాగే ఉన్నారు. స్వచ్ఛమైన మనసు ఉన్నవారే అలా ఉండగలరు. క్రమశిక్షణ గల నటుడాయన. ఒక్క రూపాయి తీసుకోకుండా మా 'కన్నప్ప'లో నటించారు మోహన్‌లాల్. ఆయన చూపించిన ప్రేమను ఎప్పటికీ మరువలేను.

మోహన్‌లాల్ అంతటి మహానటుడితో నటించే అవకాశం మా విష్ణుకు వచ్చినందుకు సంతోషంగా ఉంది. మోహన్‌లాల్‌తో నాకూ నటించాలని ఉంది. అవకాశం ఇవ్వమని అడుగుతున్నా.' అని డా.మోహన్‌బాబు అన్నారు. మంచు విష్ణు కథానాయకుడిగా ఆయన నిర్మించిన భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప'. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా కేరళలోని కొచ్చీలో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో మోహన్‌బాబు మాట్లాడారు. 'కన్నప్ప' సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉందని, అన్ని భాషల నటీనటులు నటించిన ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని, గొప్ప శివభక్తుడైన కన్నప్ప కథను ఎంతో అద్భుతంగా దర్శకుడు తెరకెక్కించారని, శివానుగ్రహంతో ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని మోహన్‌లాల్ ఆకాంక్షించారు. మోహన్‌లాల్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం పూర్వజన్మ సుకృతమని, ఇందులో ఆయన పాత్ర సర్‌ప్రైజింగ్‌గా ఉంటుందని మంచు విష్ణు తెలిపారు. సినిమాను అందరూ ఇష్టంతో, ప్రేమతో తీస్తారని, మేం మాత్రం ఈ సినిమాను భక్తితో ఓ ప్రార్థనలా తీశామని దర్శకుడు ముఖేష్‌కుమార్‌సింగ్ చెప్పారు. ఇంకా అర్పిత్ రంకా, ముఖేష్‌రిషి, ఆంటోని పెరంబవూర్ కూడా మాట్లాడారు.

# ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం : మాళవిక

తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తిందీ భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడింది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# కూలీకి 150కోట్లు?



తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై వయసు కూడా ప్రభావం చూపించలేక పోతున్నది. ఏడు పదులు దాటినా తలైవా ఇమేజ్ మాత్రం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఆయన సినిమా విజయం సాధిస్తే ఆ ప్రభావం ఎలా ఉంటుందో 'జైలర్' సినిమాతో నిరూపణ అయ్యింది. 220కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 650కోట్లు వసూలు చేసి, రజనీకాంత్ స్టామినా ఏంటో తెలియజెప్పింది. ప్రస్తుతం 'కూలీ' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు రజనీ. ఆగస్ట్ 15న విడుదల కానున్న ఈ సినిమాకోసం కోట్లాదిమంది తలైవా అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే.. 'కూలీ' సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త కోలీవుడ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. ఈ సినిమాలో నటించినందుకు గాను 150కోట్ల పారితోషికాన్ని రజనీకాంత్ అందుకున్నారనేది ఆ వార్త సారాంశం. ఇదే గనుక నిజమైతే.. ఇండియాలోనే రికార్డుగా నిలుస్తుందని అంటున్నారు. భాగస్వామ్యం, పర్సంటేజ్ విధానాలతో ప్రమేయం లేకుండా, కేవలం పారితోషికంగా మాత్రమే 150కోట్లు తీసుకోవడం దేశంలోనే రికార్డట. నిజానికి ఈ సినిమా బడ్జెట్ 375 కోట్లని తెలుస్తున్నది. అందులో రజనీ 150కోట్లు, లోకేష్ కనకరాజ్ 50కోట్లు పారితోషికాలను అందుకోగా, ఇతర పారితోషికాలు, సినిమా మేకింగ్‌కి మిగిలిన 275కోట్లు ఖర్చుపెడతారన్న మాట. మరో విషయం ఏంటంటే.. ఇప్పటికే ఈ సినిమాకు 240కోట్ల ప్రీరిలీజ్ బిజినెస్ జరిగిపోయింది. ఇంకా జరగాల్సిన బిజినెస్ చాలా ఉంది. మొత్తం మీద సినిమా నిర్మాత కళానిధి మారన్ ఇప్పటికే సేఫ్ జోన్‌లోకి వచ్చేశారన్నమాట. మరి తలైవానా మజాకా!

# మత్తు కళ్లలో మతిపోగొడుతున్న శ్రీయరెడ్డి



శ్రియ రెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీ గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె ఆమె . శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్" , "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొ దటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందింది. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ బ్యూటీ.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656